కర్నూలు | నంద్యాల
వార్త
5 అక్టోబర్ 2022 బుధవారం పేజీలు 4

## రాష్ట్రప్రభుత్వంచే పట్టు వస్త్రాలు సమర్పణ

**శ్రీశైలంప్రాజెక్టు,అక్టోబర్ 4,ప్రభాతవార్త :** శ్రీశైలమహాక్షేత్రంలో దసర మహోత్సవాలను పురస్కరించుకోని రాష్ట్రా ప్రభుత్వం తరుపున ఉపముఖ్యమంత్రివర్యులు మరియు దేవదాయశాఖ మంత్రివర్యులు కొట్టు సత్యనారాయణ శ్రీస్వామిఅమ్మవార్లకు పట్టవస్త్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక శ్రీశైలం శాసన సభ్యులు శిల్పాచక్రపాణిరెడ్డి,దేవదాయ కమీషనర్ డా.ఎం.హరిజవహర్‌లాల్,ధర్మకర్తల మండలి ఆధ్యక్షులు రెడ్డివారి చక్రపాణిరెడ్డి పాల్గొన్నారు. ఈ సమర్పణలో బాగంగా ఆలయ రాజగోపురం వద్ద పట్ట వస్త్రాలకు ప్రత్యేక పూజాదికాలు నిర్వహించబడ్డాయి. తరువాత మేళాతాళాలతో ఉపముఖ్యమంత్రి,ఏమ్మేల్య్ ఆలయ ప్రవేశం చేసి వేదపండింతులు,అర్చకస్వాముల మంత్రోంచ్చరణలతో వస్త్ర సమర్పణను చేశారు. అయా ఉత్సవ సందర్భాలలో శ్రీస్వామిఅమ్మవార్లకు పట్ట వస్త్రాలను సమర్పించేవారిని ప్రతీతి. ఈసంప్రదాయాన్ని అనుసరించే రాష్ట్రా ప్రభుత్వం ఏటా మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలోని మరియు దసరా మహోత్సవాలలోనూ పట్ట వస్త్రాలను అనవాయితీగా సమర్పిస్తుంది.

పట్టువస్త్రాలు సమర్పిస్తున్న మంత్రి,ఎమ్మేల్య్

# మమతానురాగాలకు ఆసరా.. దసరా..!

### -మనసు లోని సద్గుణమే ఆయుధం.. -మనిషి లోని దుర్గుణాలపై విజయం సాధించడమే 'విజయదశమి'.. - నేడు విజయదశమి..(దసరా)

**కోసిగి, అక్టోబరు 4, ప్రభాతవార్త :** మనిషిలో ఉండే కామ, క్రోధ, కోపతాపాల వంటి లక్షణాలను అదుపులో ఉంచుకోగలిగితే విజయం సాధించవచ్చునన్నది దసరా పండుగ ఉద్దేశ్యం.. చెడును వదిలి మంచి మార్గంలో నడుస్తూ మానవతా విలువలను కాపాడుతూ స్త్రీలను గౌరవించేలా ఈ పండుగ సూచిస్తుంది.. ముఖ్యంగా మమతానురాగాలకు ఆసరాగా ఈ దసరా పండుగ నిలుస్తోంది..తెలుగునాట సంప్రదాయాలు బాటలు సరిచేసే పెద్ద పండుగ దసరా..ఇంటిల్లిపాదీ సుఖ సంతోషాలతో అలరారే రోజు ఇది..ఊరేదైనా, ఉద్యోగమేదైనా సొంతగడ్డకు అరుదెంచే తరుణమిది.. గతంతో పోలిస్తే దసరా సంబరా లు కాస్త తగ్గినా ఆ వాసన తరగనిదంటే చెప్పనలవికానిదే.. తెలుగు వారికి ప్రీతి పాత్రమైన ముఖ్య పండుగల్లో సింహ భాగంలో నిలిచే దసరా అంటేనే అంతులేని అనుభూతి పొందుతారు. మన పల్లెల్లో ఆ వాతావరణం అలా చెరగని ముద్ర వేసుకుంది. ఈ నాటికి ఊళ్లల్లో ప్రభలు, పిండివంటల సమాహారం ప్రత్యక్షంగా చూస్తూనే ఉన్నాం. పట్టణీకరణ విశృంఖలంగా రూపాంతరం చెందుతున్న ఈ కాలంలో మన తెలుగు రాష్ట్రాల్లో ఈ పండుగ జరుపుకునే తీరే వేరు. ఆ నవరాత్రులు మరవని అనుభూతులను ఇప్పటికీ పంచుతున్నాయి. రాష్ట్రాలు వేరైనా పండుగలు, దైవం అన్నది ఒక్కటే అనే రీతిలో మన ప్రాచీన కాలం నుంచి పండుగలకు అంత విశిష్టత ఉంది. పలు రాష్ట్రాల్లోనూ వారి వారి సంస్కృతులకు అనుగుణంగా దసరా జరుపుకుం టున్నా మన తెలుగు వాకిళ్లలోని తీపి ఇంకా మిగులుతూనే ఉంటుంది..అయితే ప్రతి చోట రావణ దహనం చేస్తారు. పిల్లలు పెద్దలు, మహిళలు కొత్త బట్టలు ధరిస్తారు. జమ్మిచెట్టుకు పూజలు చేసి దర్శిస్తారు. జమ్మిని బంగారుగా భావిస్తూ అందరికీ పంచుతూ పెద్దల ఆశీస్సులు తీసుకుంటారు..

2లో

## సిద్ధిదాత్రీ దుర్గాదేవిగా దర్శనమిచ్చిన కామేశ్వదేవి అమ్మవారు

**మహానంది, అక్టోబర్ 4, ప్రభాతవార్త:** ప్రముఖ శైవక్షే త్రమైన మహానందిలో దేవిశరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. తెల్లవారుజామునే ఆలయంలో శ్రీకామేశ్వరీదేవి సహిత మహానందీశ్వరస్వామివారలకు ప్రతే్యక పూజ అలంకరణలు చేశారు. వేదపండితులు రవిశం కర్ అవధాని, అర్చక బృందంలో అధ్వర్యంలో ప్రతే్యకంగా ఏర్పాటు చేసిన యాగశాలలో చండీహోమం వివిధ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈపూజాకార్యక్రమంలో ఇఓ చంద్రశేఖర్‌రెడ్డి, దాతలు తదితరలు పాల్గొన్నారు. సిద్ధిదాత్రీ దుర్గాదేవిగాః కామేశ్వరీదేవి అమ్మవారు సిద్ధిదా త్రీ దుర్గాదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచా్చరు. శ్రీకామేశ్వరీదేవి అమ్మవారిని విశేషంగా అలంకరించి యాగశాలలో పూజాకార్యక్రమాలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆలయ చైర్మన్ కొమ్మా మహేశ్వర్‌రెడ్డి దంపతులు, దాతలు తదితరులు పాల్గొన్నారు.

## భారత్ జోడో యాత్రను జయపద్రం చేయండి

**రాహుల్ గాంధీ అడుగులో అడుగు వేస్తూ ఈ దేశంల ఉన్న ఆర్థిక సామాజిక మతపరమైన రాజకీయ వ్యత్యాసాలను తొలగించి ఐక్యం చేయడమే ఈ భారత్ జోడో యాత్ర ముఖ్య ఉద్దేశం...రండి కదలిరండి కలసి రండి తదం తొక్కుతూ పదం పాడుతూ చేయి చేయి కలిపి కాంగ్రెస్ పార్టీని బలపరుద్దాం...**

**కర్నూలు క్రైమ్,అక్టోబర్,4,ప్రభాతవార్త :** కర్నూలు పట్టణములో జరిగిన జోడో యాత్ర సన్నాహక సమావేశంలో నంద్యాల జిల్లా డిసిసి అధ్యక్షులు జై.లక్ష్మీనరసింహ యాదవ్ ఆధ్వర్యంలో తయారు చేసిన జూడో యాత్రకు సంబంధించిన పాటల సిడి ని ఆవిష్కరించిన ఏఐసిసి నాయకులు మంగళవారం కర్నూలు పట్టణములో శ్రీలక్ష్మీనరసింహ ఫంక్షన్ హాల్‌లో కర్నూలు జిల్లా డిసిసి అధ్యక్షులు ఎం.సుధాకర్ బాబు నంద్యాల జిల్లా అధ్యక్షులు జంగింటి లక్ష్మీనరసింహ యాదవ్ ఆధ్వర్యంలో రాష్ట్ర రథసారథి పిసిసి అధ్యక్షులు సాకే శైలజనాథ్ అధ్యక్షతన జరిగిన భారత్ జోడో యాత్ర సన్నాహక సమావేశంలో ఏఐసీసీ నాయకులైన ఉమెన్ చాందీ దిగ్విజయ్ సింగ్ జైరాం రమేష్ ఉత్తమ కుమార్ రెడ్డి మెయప్పన్ కొప్పుల రాజు తులసీ రెడ్డి షేక్ మస్తాన్ వలి ల చేతుల మీదుగా నంద్యాల జిల్లా అధ్యక్షులు లక్ష్మీ నరసింహ యాదవ్ భారత్ జోడో యాత్ర పై రూపొందించిన పాటల సిడి ని ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా 12 రాష్ట్రాలు 2 కేంద్ర పాలిత ప్రాంతాలు దాదాపు 3572 కిలోమీటర్ల మేర పాదయాత్ర చేపట్టడం జరుగుతుంది. ఈ పాదయాత్ర మన ఆంధ్రప్రదేశ్ లో అనంతపురం జిల్లా ఒబులాపురం నుంచి కర్ణాటకలోని బళ్లారి మీదుగా కర్నూలు జిల్లాలోని ఆలూరు ఆదోని ఎమ్మిగనూరు మంత్రాలయం మాధవరం వరకు దాదాపు నాలుగు రోజులు పాదయాత్ర చేపట్టడం జరుగతుంది. తరువాత రాయచూర్ లో ప్రవేశిస్తుంది కావున ప్రతి ఒక్కరు ఈ నెల 17వ తేది నుంచి 21 వరకు జరిగే భారత్ జోడో యాత్రను జయప్రదం చేయాలని వారు కోరారు. అందుకు ప్రతి కార్యకర్త రాహుల్ గాంధీ అడుగులో అడుగు వేస్తూ ఈ దేశంలో ఉన్న ఆర్థిక సామాజిక మతపరమైన రాజకీయ వ్యత్యాసాలను తొలగించి ఐక్యం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రదాన కార్యదర్శి ఆర్గనైజేషన్ రజీవ్ రతన్ పిసిసి ప్రదాన కార్యదర్శి చింతల మోహన్ రావు రాష్ట్రములో ని వివిధ జిల్లాల అధ్యక్షులు రాష్ట్ర ప్రతినిధులు మరియు నంద్యాల జిల్లాఉపాధ్యక్షులు బాలస్వామి స్పోక్స్ పర్సన్ ఉకొట్టు వాసు ప్రదాన కార్యదర్శి డాక్టర్ గార్లపాటి మద్దిలేటి స్వామి కార్యదర్శి యుజి జనార్ధన్ ఆళ్ళగడ్డ పుల్లయ్య గంధం మల్లేశ్వర్ రెడ్డి రాజశేఖర్ రామ్ భూపాల్ లక్ష్మన్నలోకే నాథ్‌మహేంద్ర నాగరాజ్ మబల్లికార్జున మరాయు కర్నూలు నంద్యాల జిల్లాల వివిధ అసెంబ్లీ నియోజకవర్గ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 10.50 గంటలకు కూడ హాజరుకాని ప్రభుత్వ ఉద్యోగులు

### సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఖాళీ కుర్చిల దర్శనం

**నంద్యాల విద్య, అక్టోబర్ 4, ప్రభాతవార్త:** నంద్యాల జిల్లా కేంద్రమైన తరువాత సుమారుగా 310 అఫీసు కార్యాలయాలు వెలిశాయి. ప్రభుత్వ ఉద్యోగులు ప్రజలకు అందుబాటులో ఉండి సేవచేయాలని నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఒకపక్క జిల్లా కలెక్టర్ డా.మనజీర్ జిలాని సామూన్ ప్రత్యేక అదేశాలు జారీచేసినప్పటికి కిందిస్థాయి ఉద్యోగులు, అధికారులు ఏమాత్రం పట్టించుకోకపోవడం విశేషం. కార్యా లయలకు పనుల నిమిత్తం పల్లెల నుంచి ఉదయాన్నే వస్తుంటారు. సమయపాలన పాటించకపోవడంతో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులతో ప్రతిరోజు రివూ వ్యూ సమీక్ష సమావేశాలు నిర్వహిస్తున్నప్పటికి అధికారుల్లో మార్పురాకపోవడం విశేషం.

2లో

## అభ్యంతరాలు తెలపండి

### - జిల్లా కలెక్టర్ పి.కోటేశ్వర రావు.

**కర్నూలు, అక్టోబర్ 4,ప్రభాతవార్త :** ఓటర్ జాబితా, పోలింగ్ కేంద్రాలకు సంబంధించి మార్పులు, చేర్పులు, అభ్యంతరాలు ఏవైనా ఉంటే తెలియచేయాలని జిల్లా కలెక్టర్ పి.కోటేశ్వర రావు రాజకీయ పార్టీల ప్రతినిధులను కోరారు.. మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో స్పెషల్ సమ్మరీ రివిజన్-2023 కి సంబంధించి రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ పి.కోటేశ్వరరావు సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నవంబర్ 7 వ తేదీన డ్రాఫ్ట్ ఓటర్ జాబితా విడుదల అవుతుందన్నారు.. ఆ జాబితాను రాజకీయ పార్టీలకు అందచేస్తామన్నారు.., ఓటర్ల జాబితాలో చిరునామా మార్పు, కొత్తగా నమోదు, మరణించిన వారి పేర్ల తొలగింపు ఉంటే ఫారం 8 లో అర్జీ ని పూర్తి చేసి సంబంధిత తహశీల్దార్ కార్యాలయంలో లేదా సంబంధిత బూత్ లెవెల్ అధికారులకు ఇస్తే సవరణ చేయడం జరుగుతుందన్నారు..సవరించిన ఓటరు జాబితా జనవరి 5 వ తేదీన ప్రచురించడం జరుగుతుందని తెలిపారు.. అలాగే పోలింగ్ కేంద్రంలో 1500 కి మించి ఓట్లు ఉన్నట్లైతే రెండు పోలింగ్ కేంద్రాలుగా విభజించడం జరుగుతుందని, ఎక్కడైనా పోలింగ్ స్టేషన్ 2 కిలోమీటర్లకు ఎక్కువ దూరం ఉంటే వాటి వివరాలు కూడా తమకు అందచేయాలని కలెక్టర్ కోరారు.. ఇందుకు సంబంధించి గ్రాడ్యుయేట్ ఓటర్ గా నమోదు కావాలనే వ్యక్తి 31లోపు డిగ్రీ పూర్తి చేసి ఉండాలని, అదే విధంగా ఫారం 18 ను పూర్తి చేసి సంబంధిత తహశీల్దార్ కార్యాలయంలో లేదా ఎంపీడీవో కార్యాలయంలో ఇవ్వాలని అన్నారు. టీచర్ ఓటర్ గా నమోదు కావాలంటే ఫారం 19 పూర్తి చేసి సంబంధిత మండల విద్యాశాఖ అధికారి కి లేదా జిల్లా విద్యా శాఖ అధికారికి ఇవ్వాలని కలెక్టర్ వివరించారు...

## నాడు-నేడు తరగతి గదుల నిర్మాణం కోసం భూమిపూజ

భూమిపూజ కార్యక్రమంలో పాల్గొన్న కోడుమూరు ఎమ్మెల్యే

**కర్నూలురూరల్,అక్టోబర్4,ప్రభాతవార్త:** కర్నూలు మండలంలోని ఉల్చాల గ్రామంలో మనబడి నాడు-నేడు కింద రూ.16లక్షలతో మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల నందు అదనపు తరగతి గదులు,టాయిలెట్స్ నిర్మించడానికి ఏర్పాటుచేసిన భూమి పూజ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కోడుమూరు శాసనసభ్యులు జెరదొడ్డి సుధాకర్ మరియు కర్నూలు మండల ఎంపిపి డి.వెంకటేశ్వరమ్మలతో కలిసి భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కర్నూలు మండల మాజీ ఉపాధ్యక్షులు డి.వాసు,వైస్ ఎంపిపి నెహాహ్మ్య,సర్పంచ్ విద్యాసాగర్,అమర్‌నాథ్‌రెడ్డి,స్కూల్ కమిటీ చైర్మన్ సునీల్‌బాబు,వైస్ చైర్మన్ లచ్చప్ప,సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సిద్ధిధాత్రీ అలంకరణలో చౌడేశ్వరిమాత

**బనగానపల్లె,అక్టోబర్4,ప్రభాతవార్త:** మండలంలోని నందవరం గ్రామంలో వెలసిన శ్రీ చౌడేశ్వరిమాత ఆలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా నవరాత్రుల తొమ్మిదవ రోజు మంగళవారం శ్రీ చౌడేశ్వరిమాత శ్రీ సిద్ధిధాత్రీ అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చింది.అమ్మవారి ఉత్సవమూర్తికి సిద్ధిధాత్రీ అలంకరణచేసి ప్రత్యేక మండపంలో భక్తుల దర్శనం కోసం నిలిపారు.ఆలయ ఈవో వి.ఎల్.ఎన్.రామానుజన్,మాజీ చైర్మన్ పి.ఆర్.వెంకటేశ్వరరెడ్డిల ఆధ్వర్యంలో అర్చకులు శాస్రోక్తంగా తెల్లవారుజాము నుండి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ప్రత్యేకంగా తెప్పించిన పూలమాలలతో అమ్మవారిని సుందరంగా అలంకరించి వివిధ నైవేద్యాలు సమర్పించారు.అర్చకులు శ్రీ చౌడేశ్వరిమాత ఉత్సవమూర్తికి పంచామృతాభిషేకాలు,కుంకుమార్చనలు విశేషంగా జరిపించారు.వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో శ్రీ చౌడేశ్వరిమాతను దర్శించుకున్నారు.

# మమతానురాగాలకు ఆసరా... 'దసరా'..!

(మొదటి పేజీ తరువాయి ) :

**చెడుపై విజయం:-**
మానవులు, దేవతలను ముప్పుతిప్పలు పెడుతున్న మహిషాసురుడు అనే రాక్షసుడిని రూపుమాపడానికి దుర్గాదేవి అవతరించిందని ప్రతీతి. దుర్గాదేవికి త్రిమూర్తులతో పాటు సకల దేవతలు ఆయుధాలను అందించారు. తొమ్మిది రోజుల పాటు వివిధ రూపాలలో మహిషాసురుడితో యుద్ధం చేసింది..పదో రోజు మహిషాసురుడిని అంతమొందించింది. అందుకే దీనికి విజయదశమిగా పేరు వచ్చింది. యుద్ధం చేసిన తొమ్మిది రోజులను నవరాత్రులుగా వివిధ రూపాలలో అమ్మను కొలుస్తారు. పదోరోజున విజయోత్సవాన్ని జరుపుకుంటారు.. దీనినే విజయదశమి లేక దసరా అని పిలుస్తారు.

**జమ్మి ప్రత్యేకత:-**
ఈ దసరా రోజున ప్రతి ఒక్కరు జమ్మి ఆకును తీసుకుని పెద్దలకు ఇచ్చి వారికి నమస్కారించి వారి చేత ఆశీర్వాదం తీసుకుంటారు..దీనికి ప్రత్యేక ఇతిహాసం ఉంది..పాండవులు అజ్ఞాత వాసంలోకి వెళ్లేటప్పుడు వారి ఆయుధాలను జమ్మిచెట్టుపై పెట్టారని పురాణాలు చెప్తున్నాయి..అజ్ఞాతవాసాన్ని పూర్తి చేసుకుని విజయదశమి రోజున వారి ఆయుధాలను తిరిగి తీసుకుని పూజలు చేసి కౌరవులపై యుద్ధానికి వెళ్తారు..యుద్ధంలో పాండవులు విజయం సాధిస్తారు. ఈ విజయాన్ని చెడుపై మంచి సాధించిన విజయంగా భావిస్తారు..

**సద్గుణమే ఆయుధం:-**
మనలోని సద్గుణమే ఆయుధం.. ఆ సద్గుణానికి పదును పెట్టుకోవలసిన తరణమే దసరా..అమ్మవారికి చేసే పూజల్లో ఆయుధ పూజని కూడా చేయడం సంప్రదాయం. ఆయుధమనగానే ఎవరినో వధించడానికో లేక మనల్ని రక్షించుకోవడానికో సిద్ధంగా ఉంచుకున్న ఓ పరికరం అని మనసులో ఆలోచన వస్తుంది..కానీ అమ్మ ధరించిన ఆయుధాల ఉద్దేశ్యం వేరు. వాటి అందరార్థం వేరు. అమ్మవారి చేతిలో కనిపించే ప్రతి ఆయుధానికీ మనం చేయల్సిన పూజే ఆయుధ పూజ..ఇంకా అమ్మవారి చేతిలోని ఆయుధాల గురించి చర్చించుకుంటే:-

**త్రిశూలం:-**
శివుడు దుర్గామాతకు త్రిశూలాన్ని ప్రసాదిస్తాడు.. దీంతోనే దుర్గామాత మహిషాసురుడిని సంహరిస్తుంది.. గ్రంథాల ప్రకారం సృష్టి సమతుల్యతపై ఆధారపడిన సత్వ, తమ, రాజస్ అనే మూడు లక్షణాలను సూచిస్తుంది..

**ఖడ్గం:-**
వినాయకుడు దుర్గామాతకు ఈ ఖడ్గాన్ని సమర్పిస్తాడు.. గ్రంథాల ప్రకారం ఈ దుర్గా ఖడ్గం అందులోని పదును మనిషిలోని చురుకుదనం, జ్ఞాపకశక్తి, జ్ఞాన ప్రకాశానికి సూచన..

**సుదర్శన చక్రం:-**
ఇది విష్ణువు దుర్గామాతకు సమర్పిస్తాడు.. ఇది సృష్టి కేతనమని, విశ్వం దాని చుట్టూ తిరుగుతుందని పురాణాలు చెపుతున్నాయి..

**ఈటే:-**
దీన్ని అగ్నిదేవుడు దుర్గామాతకు సమర్పిస్తాడు.. ఇది మండుతున్న శక్తి.. దీనిని శుభానికి చిహ్నంగా భావిస్తారు.. చెండు, మంచి వ్యక్తుల మధ్య బేధానికి ఇది ప్రతీక..

**వజ్ర:-**
ఇంద్రుడు తల్లికి వజ్రాయుధ శక్తిని బహుమతిగా సమర్పిస్తాడు.. వేదాల ప్రకారం ఇది ఆత్మ దృఢత్వానికి చిహ్నం, బలమైన సంకల్పానికి ఇది అజరామరణమైన శక్తి..

**విల్లు, బాణం:-**
దుర్గామాతకు విల్లు, బాణం వాయిదేవుడు, సూర్యదేవుడు సమర్పిస్తారు.. విల్లు సంభావ్య శక్తిని, బాణం గతి శక్తిని సూచిస్తుంది..

**గొడ్డలి:-**
విశ్వకర్మ మహాముని దుర్గాదేవికి గొడ్డలిని ఇస్తాడు.. ఇది చెడుతో పోరాడటానికి చిహ్నంగా పరిగణిస్తారు.. ఎటువంటి పరిణామాలకు భయపడకూడదని ఇది సూచిస్తుంది..

**విజయదశమి శుభ సమయం:-**
దసరా రోజున పంచాంగం ప్రకారం ఆశ్వీయుజ శుక్ల పక్ష దశమి తిధి అక్టోబరు 4 మధ్యాహ్నం 02.23 నుండి ప్రారంభమవుతుంది.. దశమి తిధి 05 అక్టోబరు బుధవారం 12.12 గంటలకు ముగిస్తుంది.. అలాగే శ్రావణ నక్షత్రం అక్టోబరు 4 రాత్రి 10.51 గంటలకు మొదలై అక్టోబరు 5వ తేది రాత్రి 9:15 గంటల వరకు ఉంటుంది.. అంతేకాక విజయదశమి రోజు విజయ ముహూర్తం మధ్యాహ్నం 12.13 గంటల నుండి 2:54 నిమిషాల వరకు, ఈ ముహూర్తం మొత్తం వ్యవధి 47 నిమిషాలు మాత్రమే..మధ్యాహ్నం శుభ సమయం 1:26 గంటల నుండి 3.48 గంటల వరకు ముగుస్తుంది.. వ్యవధి 2.22 గంటలు అని పంచాంగం చెబుతోంది.. ఏదైన మంచి కార్యం తలపెట్టేందుకు దశమి ఉత్తమమైనదిగా పరిగణిస్తారు..

**దసరా రోజు ఆచరించాల్సినవి:** దసరా రోజు శ్రీరాముడు, దుర్గామాత, లక్ష్మిదేవి, సరస్వతి, వినాయకుడు, హనుమంతుడిని పూజించాలి. అదే విధంగా ఆ భగవంతుడు నుంచి ప్రతి ఒక్కరికి మంచి జరగాలని కోరుకుందాము..ముఖ్యంగా సకల కోరికలు నెరవేర్చుకోవడానికి విజయ దశమి రోజు రామాయణం, శ్రీరామ రక్ష స్తోత్రం, సుందరకాండలాంటివి పఠించడం శ్రేయస్కరం.. "అయి గిరినందిని నందితమే దిని విశ్వవినోదిని నందినుతే.. గిరివరవింధ్య శిరోధి నివాసిని విష్ణువిలాసిని జిష్ణునుతే..భగవతి హే శితి కంఠ కుటుంబిని భూరి కుటుంబిని భూరి కృతే..జయ జయ హే మహిషాసుర మర్థిని రమ్యక వర్ధిని శైలసుతే..సురవర వర్షిణి దుర్ధరధర్షిణి దుర్ముఖమర్షిణి హర్షరతే..త్రిభువన పోషిణి శంకర తోషిణి కిల్బిషమోషిణి ఘోష రతే.. దనుజ నిరోషిణి దితిసుతరోషిణి దురుదశోషణి సింధు సుతే..జయ జయ హే మహిషాసుర మర్థిని రమ్యకవర్థిని శైలసుతే"..

## మహానందీశ్వరుని సన్నిధిలో శ్రీశైలం నియోజకవర్గ సమన్వకర్త పూజలు

**మహానంది, అక్టోబర్ 4, ప్రభాతవార్త:** ప్రముఖ శైవక్షేత్రమైన మహానందీశ్వరుని దర్శనార్థం శ్రీశైలం నిమోజకవర్గ సమన్వయకర్త శిల్పా భువనేశ్వర్‌రెడ్డి కుటుంబ సమేతంగా మంగళవారం వచ్చారు. ఆలయ దర్శనానికి వచ్చిన ఆలయ ఇఒ చంద్రశేఖర్‌రెడ్డి స్వాగతం పలికారు. అనంతరం స్వామి అమ్మవార్లను దర్శించుకొని ఆలయంలో ప్రతే్యక పూజలు నిర్వహించారు. అలంకార మండపంలో వేదపండితుల ఆశీర్వచనం, స్వామివార్ల తీర్థప్రసాదాలు అందించారు. ఆయన వెంట ఆలయ ధర్మకర్త గంగిశెట్టి మల్లిఖార్జున, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసులు, రాఘవశర్మ, సుబ్బయ్య, మనోహార్‌రెడ్డి తదితరులున్నారు.

## అరుణాచల గిరి ప్రదక్షిణ -సీనియర్ న్యాయవాది

**నంద్యాల హాస్పటల్, అక్టోబర్ 4, ప్రభాతవార్త:** సీనియర్ న్యాయవాది తాతిరెడ్డి తులసిరెడ్డి ఆయన సతీమణి తాతిరెడ్డి అరుణాచల గిరి ప్రదక్షిణ చేశారు. అరుచల గిరి ప్రదక్షిణలు చేస్తుండగా అరుణాచలంలో టోపీ అమ్మ పిచ్చమ్మ, అవధూత ఈమె దర్శనం కోసం విదేశాల నుంచి వచ్చి ఎదురుచుస్తుంటారు. అయితే ఎంతో పుణ్యంచేసుకున్న వారికి తారసపడుతుంది టోపి అమ్మ. ఈఅవధూత నలిగిన మాసిన బట్టలతో కనిపిస్తోంది. ఏవరితో మాట్లాడదు, ఏవరివైపు చూడదు అటువంటి ఈమె తాతిరెడ్డి దంపతులు అరుణాచల గిరి ప్రదక్షిణ చేస్తుండగా మధ్యలో వీరికి టోపీ అమ్మకనిపించింది. వీరితో పాటు ఒక కిలోమీటర్ గిరి ప్రదక్షిన చేసి మరల కనిపించకుండా అశ్చర్యాన్ని కలిగించింది. మరలా ఈ దంపతులకు ప్రత్యక్షమై టోపి అమ్మకనిపించడంతో ఆమెతో పాటు మూడు కిలోమీటర్ల మరలా అరుణాచల గిరి ప్రదక్షిణలు చేశారు. మొత్తం అవధూతతో ఐదు కిలోమీటర్ల ప్రదక్షిణలు చేసే భాగ్యం కలిగింది. ఆమె పాదాలకు సాంష్టాంగ నమస్కారం చేస్తు టోపీ అమ్మ అవధూత ఆశీర్వాదం పొందారు.

## నిత్యము వర్షాలతో అగిన జగనన్న గృహనిర్మాణాలు

**కోవెలకుంట్ల,అక్టోబరు 4,ప్రభాతవార్త :** పేద వాడికి ఇల్లు నిర్మాణమే తమ లక్ష్యాంగా ముందుకు సాగుతున్న జగన్నకు తుఫాన్‌లు అడ్డుగా మారాయి. వివరాలోకి వెళ్లితే నంద్యాల జిల్లా వ్యాప్తంగా జగన్న ఇళ్ల నిర్మాణాలు శర వేగముతో ముందుకు సాగుతున్నారు. జనవరి 2023కు పూర్తి చేయాలనే లక్ష్యంతో అబ్దిదారులను ప్రేరేపిస్తు అదికారులు ముందుకు సాగుతున్నారు. అందులో బాగంగా కోవెలకుంట్ల పట్టణంలో సుమారు 900లకు పైగా ఇళ్ల నిర్మాణము సాగుతుంది., కోర్టు వెనుక బాగాన కొన్ని అలాగే యస్‌ఆర్‌బిసి కాలనీల్లో కూడా నిర్మాణాలు కొనసాగుతున్నాయి. అయితే గత వారం రోజులుగా నిత్యము కుండ పోతగా వర్షాకుల కురుపస్తున్నాయి.దీనితో కాలనీలోకి వెళ్లడానికి అసలు వీలుకావడము లేదు. దీనికి తోడు నారాయి ట్రాక్టర్లు రావడానికి కూడా వీలు కాక పోవడముతో గత 10 రోజులుగా జగనన్న గృహాలకు బ్రేక్ పడింది. ఈ రెండు కాలనీలో దాదాపు 60శాతము పైగా ఇల్లు నిర్మాణాలు కొనసాగుతున్నాయి. అందులో రూఫ్ కొన్ని లెంటల్ వరకు ,కొన్ని, బేస్ మట్ట లో కొన్ని వివిదా స్టేజీల్లో నిర్మాణాలు శరవేగముగా సాగుతున్న తరుణంలో వర్షాలు అడ్డంకిగా మారాయి,మొత్తం మీద జగనన్న ఇళ్ల నిర్మాణాలు అనుకున్న సమయాలనికి దాదాపు 60శాతము పూర్తి అవుతాయని అశాఖ అదికారులు అశాబావాన్ని వ్యక్తం చేస్తున్నారు.

## ఆనంద్‌కు అండగా నిలుస్తాం

**ప్యాపిలి అక్టోబరు 4(ప్రభాతవార్త):** ప్యాపిలికి చెందిన టిడిపి నాయకులు ఆనంద్ అనారోగ్యానికి గురై కర్నూలులోని అమ్మ హస్పటల్‌లో చికిత్స పోందుతున్నారు. అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పోందుతున్నారన్న సమాచారాన్ని అందుకున్న బిసి సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి నాగేశ్వరరావుయాదవ్ మంగళవారం ఆసుపత్రికి వెళ్ళి చికిత్స పోందుతున్న ఆనంద్‌ను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆనంద్ త్వరితగతిన కోలుకోని క్షేమంగా ఇంటికి రావాలని కోరారు. ఆనంద్ కుటుంబానికి అండగా నిలుస్తామని ప్రకటించారు. చికిత్స పోందుతున్న ఆనంద్‌ను నంద్యాల జిల్లా బిసి సెల్ అధికార ప్రతినిధి రామ్మోహన్‌యాదవ్, తెలుగు యువత మండల అధ్యక్షులు కోదండరామయ్యలు కలిసి పరామర్శించారు.

## కన్యకాపరమేశ్వరీ మాత పూజలో జిసిఆర్ కుటుంబం

**కోవెలకుంట్ల,అక్టోబరు 4,ప్రభాతవార్త :** దసరా నవరాత్రి ఉత్సవాల్లో బాగంగా మంగళవారము స్థానిక కన్యకాపరమేశ్వరీ మాత అలయం జెడ్‌టిసి, సభ్యులలై వెంకటలక్ష్మమ్మ, కుమారుడు జిసిఆర సుధీరుకుమారరెడ్డితో కలిసి పారిశ్రామికవేత్త మేజరు గ్రామ ఉపసర్పంచు జిసిఆర సూర్యనారాయణరెడ్డి పూజలు చేశారు. ప్రాత:కాలమునే కుటుంబ సమేతము అయన అలయానికి చేరుకోగనే అయన నిర్వహకులు అయనకు పూర్ణకుంభాబిషేకముతో స్వాగతము పలికారు. అనంతరము వేదపండితల మంత్రోత్సాహాల నడుమ కుటుంబ మంతా పూజలు చేశారు.

## గ్రామాలలో దండోరా వేయించి రైతులకు ఈకేవైసీ పై అవగాహన కల్పించండి-జిల్లా కోటేశ్వరరావు

**కర్నూలురూరల్, అక్టోబర్ 4, ప్రభాతవార్త:** గార్గేయపురం గ్రామంలో రైతుభరోసా కేంద్రంలో ఈక్రాప్ బుకింగ్ వివరాలను వీఏఏ మరియు వీఆర్వోల తనిఖీని జిల్లా కలెక్టర్ కోటేశ్వరరావు మంగళవారం పరిశీలించారు. గ్రామంలోని రైతులతో జిల్లా కలెక్టర్ ముఖా ముఖి నిర్వహించి ఈక్రాప్ బుకింగ్ పై అవగాహన కల్పించారు.అలాగే గ్రామసాయిలో శిక్షణ నిమిత్తం వచ్చిన మహానంది వ్యవసాయ కళాశాల విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించారు.అనంతరం రైతుభరోసా కేంద్రం పక్కనే ఉన్న టమోట మార్కెట్‌ను సందర్శించి టమోట యొక్క మార్కెట్ ధర రైతులకు గిట్టుబాటు అవుతుందా లేదా రోజువారి విక్రయాలు ఎలా ఉన్నాయని రైతులతో జిల్లా కలెక్టర్ టమోట రైతుల సమస్యల గురించి ఆరా తీశారు.టమోట రైతుల పరిస్థితి బాగలేదని టమోట రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలని రైతులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు.తదనంతరం గ్రామ సచివాలయాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీచేసి సిబ్బంది హాజరుపట్టిక,ఉద్యోగుల మూమెంట్ తదితర రిజిస్టర్లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు.సచివాలయం పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు ఎంత మంది హాజరవుతున్నారు,పాఠశాలకు హాజరుకాని విద్యార్థుల పట్ల ఏ విధమైన చర్యలు తీసుకుంటున్నారని వెల్ఫేర్ అసిస్టెంట్‌ను అడిగి జిల్లా కలెక్టర్ తెలుసుకున్నారు.బాల్య వివాహాలకు సంబంధించి ఏమైనా ఉంటే వెంటనే కేసులు నమోదుచేయాలని కర్నూలు రూరల్ తహసీల్దార్ వెంకటేష్ నాయక్‌ను ఆదేశించారు.ఉన్నతాధికారులు సచివాలయాన్ని ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తుండాలని ఆయన అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఏడీఏ సాలురెడ్డి,ఆర్డీవో హరిప్రసాద్,తహసీల్దార్ వెంకటేష్ నాయక్,మండల అగ్రికల్చర్ ఆఫీసర్ విశ్వనాథ్,గ్రామ వీఆర్వోలు,సచివాలయ సిబ్బంది,గార్గేయపురం మాజీ సర్పంచ్ ఆర్.ఏసేబు,గ్రామ రైతులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి

**బేతంచెర్ల,అక్టోబర్4,ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఆర్ఎస్ రంగాపురం గ్రామ సమీపంలో సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన చింతామను మధుశేఖర్(25)అనే వ్యక్తి కర్నూలు ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఏఎస్ఐ లింగమయ్య మంగళవారం తెలిపారు.బుక్కాపురం గ్రామానికి చెందిన మధుశేఖర్‌కు భార్య ఉషారాణి తల్లిదండ్రులు చింతమాను మద్దయ్య,లక్ష్మిదేవిలు ఉన్నారు.ఈ సంఘటన పై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ తెలిపారు.

## పోలీస్‌స్టేషన్‌లో ఆయుధ పూజ నిర్వహించిన సీఐ

**బేతంచెర్ల,అక్టోబర్4,ప్రభాతవార్త:** పట్టణంలోని పోలీస్‌స్టేషన్‌లో మహర్నావమి సందర్భంగా సీఐ ప్రీతమ్‌రెడ్డి మంగళవారం ఆయుధ పూజ నిర్వహించారు.అర్చకులు శ్రీనివాసులు వేదమంత్రాలతో ఆయుధాలకు పూజ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏఎస్ఐలు,కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

## కనుమకింది కొట్టాలలో పనుల పురోగతి పై ఆరా తీసిన ఎంపిపి

**బేతంచెర్ల,అక్టోబర్4,ప్రభాతవార్త:** మండల పరిధిలోని కనుమకింది కొట్టాల గ్రామ పంచాయతీ నందు జరుగుతున్న పనుల పురోగతి పై ఎంపిపి బుగ్గన నాగభూషణంరెడ్డి మంగళవారం ఆరా తీశారు .గ్రామంలోని పాఠశాలలో జరుగుతున్న నాడు-నేడు పనులను,మురుగు కాలువలను సర్పంచ్ మల్లయ్యతో కలిసి ఆయన పరిశీలించారు.అనంతరం గ్రామానికి వేస్తున్న రోడ్డును త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆయన ఆదేశించారు.వారితోపాటు సొసైటీ డైరెక్టర్ నాగేశ్వరరావు,గ్రామ పెద్దలు ఉన్నారు.

## మండల ప్రజలంతా సుఖశాంతులతో జీవించాలి

**గడివేముల అక్టోబర్ 4 ప్రభాతవార్త :** ధైర్యం, స్థైర్యానికి ప్రతీకగా విజయదశమి పండుగను మండల ప్రజలంతా ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఎస్సై బీటీ వెంకటసుబ్బయ్య పేర్కొన్నారు. మంగళవారం ఠాణాలో సిబ్బందితో కలిసి ఆయుధపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...దుర్గాష్టమి సందర్భంగా స్టేషన్‌లో ఆయుధపూజ నిర్వహించటం ఆనవాయితీగా వస్తోందన్నారు. ప్రజలంతా శాంతి, సామరస్యాలతో జీవించే విధంగా దుర్గామాత ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు.

## మహిషాసురమర్ధినిగా అలంకరణ చేసిన వెంకాయపల్లె ఎల్లమ్మ అమ్మవారు

**కర్నూలురూరల్,అక్టోబర్4,ప్రభాతవార్త:** దేవిశరన్నవరాత్రుల మహోత్సవాలలో భాగంగా దేవాదాయ ధర్మదాయ శాఖ ఆధ్వర్యంలో కర్నూలు మండలంలోని వెంకాయపల్లె గ్రామ సమీపాన వెలసిన ఎల్లమ్మ అమ్మవారిని మంగళవారం మహిషాసురమర్ధినిగా అలంకరణ చేశారు.ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు వేకువజాము నుండే బారులుతీరారు.అమ్మవారికి భక్తులు కుంకుమార్చనలు,అభిషేకాలు నిర్వహించారు.వెంకాయపల్లె ఎల్లమ్మ దేవస్థానం కార్యనిర్వాహణాధికారి ఎన్.సీతారామిరెడ్డి, వెంకాయపల్లె ఎల్లమ్మ దేవస్థానం చైర్మన్ బేతం కృష్ణుడు భక్తులకు ఆలయ ప్రాంగణంలో అల్పాహారం ఏర్పాటుచేసి అమ్మవారి దర్శనార్థం వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఎల్లమ్మ దేవస్థానం ఆలయ పూజారులు చిన్నయ్య,ఎల్లరాజు,బాలరాజు, దేవాదాయ శాఖ సిబ్బంది సాయికుమార్,రమణలు పాల్గొన్నారు.

## ఓటరు నమోదు కార్యక్రమంలో గుడిసె క్రిష్ణమ్మ

**ఆదోని,అక్టోబరు 4,ప్రభాతవార్త :** మండల పరిధిలోని కపటి గ్రామంలో మంగళవారం మాజీ సర్పంచ్ మాధవ అధ్యక్షతన రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి రామ్‌గోపాల్‌రెడ్డిని ఎన్నికల్లో భాగంగా డిగ్రీ విద్యార్థులకు కొత్త ఓటరు నమోదు చేయించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెదేపా మాజీ ఇంచార్జ్ గుడిసె క్రిష్ణమ్మ హాజరై టిడిపి అభ్యర్థి విజయానికి అందరు కృషి చేయాలని అన్నారు. ఈ సందర్భంగా ఆమె ఓటు పొందిన డిగ్రీ విద్యార్థులు,టిడిపి కార్యకర్తలను ఆమె కలవడం జరిగింది.

## 10.50 గంటలకు కూడ హాజరుకాని ప్రభుత్వ ఉద్యోగులు

(మొదటి పేజీ తరువాయి ) : నంద్యాల సబ్ రిజిష్ట్రర్ కార్యాలయం, సబ్ ట్రెజరీ, తహశీల్దార్ కార్యాలయంలో ఒకే ప్రాంగణంలో ఉన్నాయి. నిత్యం ఈకార్యాలయాలు ఎప్పుడు రద్దీగా ఉంటాయి. ప్రజలు పనుల కోసం ఈకార్యాలయాలకు ఎక్కువగా వస్తుంటారు. ప్రభుత్వం ఉద్యోగుల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలుచేస్తున్నప్పటికి సమయపాలన పాటించకపోవడంతో ప్రభుత్వానికి చెడ్డపేరు రావడం సహజం. ప్రభుత్వ నిబంధనల మేరకు ప్రాథమిక పాఠశాలలైతే ఉదయం 9 గంటల నుంచి 3.40 గంటల వరకు, ఉన్నత పాఠశాలలైతే 4.40 గంటల వరకు ఉపాధ్యాయులు విధుల్లో ఉండాలి. ప్రభుత్వ కార్యాలయాలు ఉదయం 10.30 గంటలకు కార్యాలయానికి హాజరుకావాల్సి ఉంటుంది. మధ్యాహ్నం 1 గంట నుంచి 2 గంటల వరకు భోజన సమయంగాను సాయంత్రం 5 గంటల వరకు విధుల్లో ఉద్యోగులు పనిచేయాల్సి ఉంటుంది. చాల కార్యాలయాల్లో ఉద్యోగులు సమయపాలన పాటించకుండా 11 గంటల తరువాత హాజరవుతూ సీటులో 20 నిమిషాలు కూర్చోవడం, టీ తాగడానికి బయటకు వెళ్లడం, అరగంటసేపు కాలక్షేపంతో మాట్లాడడం తిరిగి కార్యాలయానికి రావడం, భోజనం అనంతరం 3 గంటల తరువాతే కార్యాలయానికి ఉద్యోగులు రావడం విశేషం. దీనిపై ప్రజలు పలువిధాలుగా చర్చించుకుంటున్నారు. సమయపాలన పాటించకపోతే పనులు పెండింగ్‌లో పడిపోతున్నాయని ప్రజలు అందోళన వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలో జిల్లా ట్రెజరీ కార్యాలయం, అర్‌అండ్‌బి, ఆర్డీఓ, ఇరిగేషన్, ఫారెస్టు ఆఫీసు, విద్యాశాఖ కార్యాలయం, జిల్లా వైద్యశాఖాధికార్యాలయం, జిల్లా ప్రభుత్వ వైద్యశాల, కమర్షియల్ ట్యాక్స్, ఇన్‌కంట్యాక్స్, పశుసంవర్ధకశాఖ, ఇంజనీరింగ్‌శాఖ, తూలికల కొలతల శాఖ, డ్రగ్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయం, మండల పరిషత్ కార్యాలయం, జిల్లా సిఇఓ కార్యాలయంలో కూడ ఉద్యోగులు సమయపాలన పాటించడం లేదనే అరోపణలు వినిపిస్తున్నాయి. ఏ కార్యాలయంలో కూడ బయోమెట్రిక్ యంత్రాలు లేకపోవడంతో ఉద్యోగులు ఇష్టరాజ్యంగా వస్తున్నప్పటికి సంబంధిత డిడిఓలు ఉదాసీన వైఖరీ అవలంబిస్తున్నారనే అరోపణలు వినిపిస్తున్నాయి. పాఠశాలల్లో ఉపాధ్యాయులకు తమ సొంత సెల్‌ఫోన్‌లలోనే ముఖ అధారిత హాజరు యాప్‌ను అమలుచేసి పాఠశాలలకు సక్రమంగా వెళ్లె విధంగా ప్రభుత్వం చేపట్టిన చర్యలను ప్రజలు హర్షిస్తున్నారు. మిగతా కార్యాలయాల్లో పనిచేసే ప్రభుత్వ ఉద్యోగులందరికి తమసొంత సెల్‌ఫోన్‌లలోనే ముఖ అధారిత హాజరుయాప్‌ను అమలుచేసి జీతాలతో లింక్‌చేస్తే ప్రభుత్వ ఉద్యోగుల పనితీరు మారుతుందని పలువురు మేధావులు చర్చించుకుంటున్నారు. ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## వైభవంగా ఆయుధపూజ..

**హోళగుంద,అక్టోబరు 4,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన హోళగుందలో విజయదశమి ముందురోజు నిర్వహించుకునే ఆయుధపూజ కార్యక్రమాన్ని శ్రీ సిద్దేశ్వర స్వామి ఆలయ ధర్మకర్త,మాజీ సర్పంచ్ రాజా పంపన్నగౌడ్ వందలాది సంవత్సరాల నుండి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు రాజాపంపన్నగౌడ్ తెలిపారు. అలాగే అధికారులు, ప్రజలు వైభవంగా నిర్వహించారు. మండల కేంద్రం హోళగుందలో స్థానిక పోలీస్‌స్టేషన్ నందు ఎస్ఐ అబ్దుల్ జహీర్ ఆధ్వర్యంలో ఆయుధ పూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. ఎల్లార్తి సచివాలయం నందు ఆయుధ పూజ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు.

## రజకులను గ్రామబహిస్కరణ చేయడం దుర్మార్గం -ఏపీ రజక ఎస్సీ చైతన్య సాధన సమితి

**నంద్యాల హాస్పటల్, అక్టోబర్ 4, ప్రభాతవార్త:** ఆంధ్ర రాష్ట్రంలో రజకులను గ్రామ బహిస్కరణకు గురిచేసిన అగ్రవర్ణ పెద్దలపై కేసులు నమోదుచేసి కఠిన చర్యలు తీసుకోవాలని ఏపీ రజక ఎస్సీ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు నందవరం శ్రీనివాసులు డిమాండ్ చేశారు. స్థానిక రజకసంఘం కార్యాలయంలో విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ శ్రీకాకుళం జిల్లా జి సిగాడం మండలంలోని బతువ గ్రామంలో రజక సామాజికవర్గానికి చెందిన కుటుంబాలను అగ్రకులాలకు చెందిన కొందరు గ్రామపెద్దలు రజక వృత్తికి అటంకం కలిగించవద్దని నీలదీసిన పాపానికి గ్రామంలో రజకులను గ్రామ బహిష్కరణ చేస్తున్నట్లు దండోర వేయించి రజకులకు నిత్యావసర వస్తువులు వారికి ఎటువంటి సహకారం ఇవ్వవద్దని అదేశాలు ఇవ్వడం ఏమిటని ప్రశ్నించారు. రజకులు బిసిల్లో ఒక వర్గానికి చెందినవారని గ్రామాల్లో రజకులతో వెట్టిచాకిరి చేయించుకుంటూనే గ్రామ బహిష్కరణ చేస్తారా అని అగ్రహం వ్యక్తం చేశారు. నాయకులు ఎన్నికల సహాయంలో మాత్రమే రజకులపై ప్రేమను ఒలకబోస్తారని ఆ తరువాత రజకుల సమస్యలు పట్టించుకోరని ఆరోపించారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత వందల సంఖ్యలో రజకులపై దాడులు, బహిస్కరణలు జరుగుతున్నప్పటికి పాలకులకు చీమకుట్టినట్లు కూడ లేదని ఆయన అవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రజక సంఘాల నాయకులు ఎస్సీ జాబితా కోసం పోరాటానికి సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు.

## పత్తికొండ పోలీస్‌స

## క్రీడాకారులకు దుస్తులు పంపిణీ

క్రీడాకారులకు దుస్తులు పంపిణీ చేస్తున్న దృశ్యం

**మంత్రాలయం,అక్టోబర్ 4,ప్రభాతవార్త:** నియోజకవర్గకేంద్రమైన మంత్రాలయం పట్టణానికి చెందిన క్రికెట్ క్రీడాకారులకు తెలుగు యువత జిల్లా మీడియా కో-ఆర్డినేటర్ విజయరామిరెడ్డి,జిల్లా కార్య నిర్వాహక కార్యదర్శి పన్నగ నాగసేన స్వామిలు మంగళవారం క్రీడా దుస్తులను పంపిణీ చేశారు.గ్రామీణ స్థాయిలో క్రీడాకారులు ఉన్నతమైన స్థానంలో ఉండాలని,మంచి నైపుణ్యంతో క్రీడల్లో రాణించాలని ఈ సందర్భంగా వారు కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపిటిసి నక్కి వె ంకటేష్,వట్టెప్ప నరసింహులు,అండే హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

## ఓంకారంలో వైభవంగా గ్రామోత్సవం

గ్రామోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

**బండిఆత్మకూరు, అక్టోబర్ 4, ప్రభాతవార్త:** మండలంలోని ఓంకార పుణ్యక్షేత్రంలో వెలసిన శ్రీగంగాఉమ సమేత సిద్ధేశ్వరస్వామి దేవస్థానంలో ఆలయ చైర్మన్ అన్నెం విశ్వనాథ్‌రెడ్డి ఈఓ మోహన్ అధ్వర్యంలో శరన్నవరాత్రుల సందర్భంగా తొమ్మిదవ రోజు అమ్మవారిని పల్లకీలో గ్రామోత్సవం నిర్వహించారు. భాజభజంత్రీల మధ్య కోలాటాల మధ్య వేదమంత్రోచ్చరణలతో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల పరిషత్ అధ్యక్షులు దేరెడ్డి చిన్నసంజీవరెడ్డి, వైసీపీ నాయకులు శ్రీనివాసరెడ్డి, బలరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం స్వామివార్ల తీర్థప్రసాదాలు భక్తులకు అందజేశారు. ఈకార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో కత్తికి యూటిఎఫ్ మద్దతు

**నంద్యాల విద్య, అక్టోబర్ 4, ప్రభాతవార్త:** పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎస్టీయు అభ్యర్థి కత్తి నరసింహారెడ్డికి యూటిఎఫ్ మద్దతు ఇవ్వడం హర్షించదగ్గ విషయమని ఎస్టీయు రాష్ట్ర సహాధ్యక్షులు, ఉపాధ్యక్షులు చంద్రశేఖర్, గోపాలకృష్ణలు పేర్కొన్నారు. మంగళవారం యూటిఎఫ్ టీచర్స్ కార్యాలయంలో ఇరువురు జిల్లా రాష్ట్ర నాయకులు చర్చించుకొని రాష్ట్ర కమిటీ అదేశాలమేరకు కత్తినరసింహారెడ్డి గెలుపుకు యూటిఎఫ్ మద్దతు తెలుపుతుందని జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వరప్రసాద్, సుధాకర్‌లు పేర్కొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యలప అపార అనుభవంతో పాటు గత ఆరుసంవత్సరాల కాలంలో ఎన్నోసమస్యలు పరిష్కరించి ప్రభుత్వంతో చర్చలు జరిపి సఫలీకృతమయ్యారని తెలిపారు. పట్టభద్రుల నియోజకవర్గ అభ్యర్థి పోతుల నాగరాజును గెలుపునకు కూడ ఎస్టీయు యూటిఎఫ్‌లు సంయుక్తంగా గెలుపుకు కృషిచేస్తామని ఎస్టీయు జిల్లా అధ్యక్ష ప్రధానకార్యదర్శులు అజాంబేగ్, మౌలాలిలు తెలిపారు. అంకితభావంతో పనిచేసే వీరిపురు శాసనమండలి అభ్యర్థులుగా గెలుపొందేవరకు ఇరుసంఘాల నాయకులు, ఉపాధ్యాయులు, అభిమానులు, కుటుంబ సభ్యులు పోరాడతామని పేర్కొన్నారు. సమస్యలపై స్పందించడమే తనువుగా కెజిబివి, మోడల్‌స్కూల్, ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీలు వంటి అంశాలపై ఉపా ధ్యాయులకు మద్దతు ఇచ్చారని వారు పేర్కొన్నారు. ఎస్టీయు యూటిఎఫ్ నాయకులు, కార్యకర్తలు సుబ్బరాయుడు, రామ కృష్ణ, బాలస్వామి, రాంమోహన్, రాష్ట్ర సాంకేతిక కమిటీ కన్వీనర్ నాగేంద్రకుమార్, శ్రీనివాసరావు, నరసింహారావు, దేవేంద్రర్‌రెడ్డి, సుబ్బయ్య, చిన్నపురెడ్డి, రామిరెడ్డి, గురునాథ్ జిల్లాలోని పలువురు పాల్గొన్నారు.

ఎస్టీయు యూటిఎఫ్ నాయకులు గెలుపుకు సంఘీభావం

## టిడిపి మాజీ నాయకుడు మృతికి నివాళ్లు అర్పించిన మాజీ ఎమ్మెల్యే భూమా

**నంద్యాల, అక్టోబర్ 4, ప్రభాతవార్త:** టిడిపి అవిర్భావం నుంచి తెలుగుదేశం పార్టీలో ఉంటూ ఎన్నో సేవా కార్యక్రమాలు చేసి ఉన్నత పదవులు పొందిన యాతం జయచంద్రారెడ్డి మరణంతో కొంతవరకు పార్టీకి తీరనిలోటని నంద్యాల మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జీ భూమా బ్రహ్మానందరెడ్డి పేర్కొన్నారు. కొద్దిరోజులుగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ అకస్మాత్తుగా మృతి చెందారు. ఆయన పార్థివదేహానికి నివాళ్లు అర్పించి, వారి అత్మకు శాంతిచేకూరాలని ఆయన కోరారు. పార్టీ అవిర్భావం నుంచి మాజీ మంత్రి, ప్రస్తుత ఎమ్మెల్సీ ఎన్ఎండి ఫరూక్ ముఖ్య అనుచరుడిగా ఉంటూ శ్రీశైలం దేవస్థానం ట్రస్ట్‌బోర్డు చైర్మన్‌గా కూడ పదవిని చేపట్టారు. 2021 వరకు టిడిపి పార్టీలో ఉన్నారు. గతకొద్దికాలంలో ఆరోగ్యం సరిగాలేక రాజకీయాలకు దూరంగా ఉంటున్నారు. ఆయన మృతి పార్టీకి తీరనిలోటని భూమా బ్రహ్మానందరెడ్డి పేర్కొన్నారు.

నివాళ్లు అర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే భూమా

## టిడిపి నూతన కార్యాలయం ప్రారంభం

టిడిపి కార్యాలయాన్ని ప్రారంభ దృశ్యం

**బండిఆత్మకూరు, అక్టోబర్ 4, ప్రభాతవార్త:** మండలంలోని ఏ కోడూరు గ్రామంలో చెన్నకేశవస్వామి దేవస్థానం మాజీ చైర్మన్ వైవి సుబ్బారెడ్డి అధ్వర్యంలో టిడిపి నూతన కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈకార్య క్రమానికి ముఖ్య అతిథిగా మహానంది దేవస్థానం మాజీ చైర్మన్ కంచర్ల సురేష్‌రెడ్డి పాల్గొని పార్టీ కారా ్యలయాన్ని ప్రారంభించారు. ఈసందర ్భంగా వారు మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికలకు గ్రామ గ్రామాన తెలుగుదేశం పార్టీకి పూర్వవైభవానిన తీసుకురావడానికి ఆంధ్రరాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపించడానికి చంద్రబాబునాయుడు సారధ్యంలో టిడిపి ప్రభుత్వం ఏర్పాటుదిశగా ప్రతిఒక్కరు కృషిచేయాలని టిడిపి శ్రేణులు పిలుపునిచ్చాయి. శ్రీశైలం నియోజకవర్గంలో టిడిపి జెండా ఎగిరే విదంగా తెలుగుతమ్ముళ్లందరు కృషిచేయాలని తెలిపారు. ఈకార్యక్రమంలో వైవి సుబ్బారెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, తాటికొండ బుగ్గరాముడు, మహేష్‌బాబు, జూటూరు కృష్ణారెడ్డి, సాయిబాబారెడ్డి, బి కోడూరు వెంకటరామయ్య తదితరులు పాల్గొన్నారు.

## కెవిపిఎస్ నూతన జెండావిష్కరణ

అంబేద్కర్ చిత్రపటానికి పూలామల వేసి మాట్లాడుతన్న నాయకులు

**ఆదోని రూరల్,అక్టోబరు 4,ప్రభాతవార్త :** కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం(కెవిపిఎస్) ఆద్వర్యంలో మంగళవారం కెవిపిఎస్ నూతన జెండాను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమం కెవిపిఎస్ గ్రామ కార్యదర్శి తాయన్న అధ్యక్షతన జరిగింది. ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి అనంతరం గ్రామపెద్దలు గాబ్రియల్,రామప్ప నూతన కెవిపిఎస్ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు దేవా సహాయం హాజరై మాట్లాడారు. మనసంఘం ఏర్పడి 24సం॥లు పూర్తి చేసుకుందని అయితే ఎక్కడ దళితులపై దాడి జరిగినా రాజీలేని పోరాటాలు నిర్వహిస్తున్నామన్నారు. మన సంఘం ఆత్మగౌరవం,సమానత్వం, కులనిర్మూలన లక్ష్యంతో పనిచేస్తుందన్నారు. అనేక రకాల పోరాటాలు,ప్రతి ఘటనలు నిర్వహించామన్నారు. గ్రామంలో జరుగుతున్న కులవివక్ష అంటరానితనానికి వ్యతిరేకంగా అక్టోబరు 17న జరిగే ప్రతిఘటన కార్యక్రమం గ్రామగ్రామాన ప్రచారం నిఇర్వహించి జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ నాయకులు మహారాజు,ప్రతాప్,గాది,వీరేష్,భీమేష్, ఇమ్మానియేల్,హోసన్నా, ఈరన్న,జీవరత్నం,గ్రామపెద్దలు రామన్న,తిక్కన్న, భీమేష్,గ్రామపెద్దలు పాల్గొన్నారు.

## చాగలమర్రి ఎస్ఐ విధి నిర్వహణలో బాధ్యతారాహిత్యంపై చర్యలు తీసుకోవాలి

**నంద్యాల, అక్టోబర్ 4, ప్రభాతవార్త:** చాగలమర్రి బాలికోన్నత పాఠశాలలో గత నెల 24వ తేదిన గణిత ఉపాధ్యాయురాలైన ఎస్సీ మహిళా విజయ విద్యావతిపై అదేపాఠశాల హెచ్ఎం బయటి వ్యక్తులతో దాడిచేయించిన సంఘటనలో పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదుచేయడం జరిగిందని జాతీయ మాలమహానాడు జాతీయ కార్యదర్శి సొగరాజు మునెయ్య, రా ష్ట్ర మాలమహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు కెడం సుబ్బరాయుడులు పేరొ ్కన్నారు. ఈసంఘటనపై సబ్ ఇన్‌స్పెక్టర్ విధి నిర్వహణలో ఉండి ఉద్దేశ్యపూర్వకంగా, బాధ్యతారాహిత్యంగా వ్యవహరించి ఎఫ్ఐఆర్ నమోదుచేసే విషయంలో అసంపూర్తిగా సెక్షన్లు నమోదుచేసి దోషులను రక్షించే ప్రయత్నాలు చేసిన ఎస్ఐపై చర్యలు తీసుకోవాలని నంద్యాల జిల్లా ఎస్పీకి ఫిర్యాదుచేసినట్లు వారు తెలిపారు. ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధకచట్టంలోని సెక్షన్ 4 కింద కేసునమోదుచేయాలని ఫిర్యాదులో కనబరిచిన నేరాలకు సంబంధించి సరైన సెక్షన్లు ఐపిసి 307, మరియు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి సెక్షన్లు ఎఫ్ఐఆర్ 159/2022లో నమోదుచేయాలని వారు డిమాండ్ చేశారు. త్వరలో పాఠశాలలు తెరువనున్నందున గణిత ఉపాధ్యాయురాలిపై మరలా దాడిజరగకుండా రక్షణ కల్పించి ఎలాంటి అవాంచనీయ సంఘటనలు లేకుండా చూడాలని నేతలు జిల్లా ఎస్పీ రఘువీరారెడ్డికి వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో బిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు సతీష్‌కుమార్, విశ్వం, బాధితురాలు విజయ విద్యావతి, వెంకటరమణలు పాల్గొన్నారు.

ఎస్పీకి ఫిర్యాదుచేస్తున్న జాతీయ అధ్యక్షులు, బాధితురాలు

## ఆలయాలను దర్శించుకున్న లోకాయుక్త జడ్జి లక్ష్మణారెడ్డి

**బనగానపల్లెరూరల్,అక్టోబర్4,ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని నందవరం గ్రామంలో వెలసిన శ్రీ చౌడేశ్వరిదేవి ఆలయాన్ని లోకాయుక్త జడ్జి బి.లక్ష్మణారెడ్డి కుటుంబ సమేతంగా మంగళవారం దర్శించుకున్నారు. ముందుగా జడ్జి ఆలయానికి చేరుకోగానే ఆలయ ఈవో వి.ఎల్.ఎన్.రామానుజన్ ఆలయ మర్యాదలతో సాంప్రదాయబద్ధంగా పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.అనంతరం శ్రీ సిద్ధిధాత్రీ అలంకరణలో ఉన్న శ్రీ చౌడేశ్వరిమాతకు కుంకుమార్చనలతోపాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు.తదనంతరం యాగంటిలో వెలసిన శ్రీ ఉమామహేశ్వరస్వామి అమ్మవార్లను జడ్జి లక్ష్మణారెడ్డి కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు.ఈ సందర్భంగా జడ్జి ఆలయానికి చేరుకోగానే ఆలయ ఈవో చంద్రశేఖర్‌రెడ్డి,ఆలయ చైర్మన్ తోట బుచ్చిరెడ్డి,అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.అనంతరం జడ్జి శ్రీ ఉమామహేశ్వరస్వామి మూలవిరాట్‌కు అభిషేకాలు,ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ మేరకు ఆయా ఆలయాల ఈవోలు జడ్జిని శాలువతో సన్మానించి స్వామిఅమ్మవార్ల చిత్రపటాలతోపాటు తీర్థప్రసాదాలు అందించారు.అలాగే బనగానపల్లె-యాగంటి మార్గంలో ఉన్న ఎంతో పురాతన చరిత్ర కలిగిన పాతపాడు బంగ్లా(నవాబ్‌బంగ్లా)ను సందర్శించారు.తదనంతరం బనగానపల్లె పట్టణంలోని కొండపేటలోని గరిమిరెడ్డి అచ్చమాంబ(చింతమానుమఠం)లో వెలసిన శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామివారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డోన్ డీఎస్పీ శ్రీనివాసరెడ్డి,బనగానపల్లె సీఐ సుబ్బరాయుడు,ఎస్ఐ పి.రామిరెడ్డి,నందివర్గం ఎస్ఐ రామాంజనేయరెడ్డి,బనగానపల్లె తహసీల్దార్ రామకృష్ణ,ఆర్ఐలు రాఘవేంద్రరావు,ప్రవీణ్ కుమార్,వీఆర్వోల సంఘం అధ్యక్షులు సురేష్‌రెడ్డి,అర్చకులు మహేష్ శర్మ,లోకేనాథ్,దేవుడు,ఆర్కియాలజి అధికారి శ్రీనివాసులు,పోలీస్,రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

కుటుంబ సమేతంగా దర్శించుకున్న లోకాయుక్త జడ్జి

## ఆవు దూడకు అంతిమ సంస్కారం

**బనగానపల్లె,అక్టోబర్4,ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలో ఆవుదూడ రోడ్డు ప్రమాదంలో మృతి చెందింది.ఈ సంఘటన సోమవారం రాత్రి ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో జరిగింది.ఆర్టీసీ బస్సు ఢీకొనడం వల్ల దూడ మృతి చెందింది.దీనిని గుర్తించిన పలువురు మంగళవారం ఉదయం ఆవుదూడకు అంతిమ సంస్కారం సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు.హిందూవులకు పూజనీయమైన గోమాత సేవ చేసుకుంటే దేవతలు కరుణిస్తారని ప్రతీతి.సోమవారం రాత్రి రోడ్డు ప్రమాదంలో లేగదూడ మృతి చెందడంతో దానిని తల్లి దూడను వదిలి దూరం వెళ్లకుండా దాని చుట్టు తిరుగుతూ తల్లిప్రేమను చాటుకుంది.ఈ సంఘటనను తిలకించిన పలువురు కంటతడిపెట్టారు.ఆవుదూడ యజమాని ఎవరో తెలియకపోవడం హిందూబంధువులు ఆవుదూడకు అంతిమసంస్కారం నిర్వహించారు.మృతి చెందిన దూడను ఎద్దుల బండి పై ఉంచి ఊరేగింపుగా తీసుకువెళ్లి హిందూ స్మశానవాటిక వద్ద గొయ్యితీసి శాస్త్రబద్ధంగా అంతిమ సంస్కారం నిర్వహించారు.బనగానపల్లె పట్టణ వీహెచ్‌పీ,బీజేపీ,గణేష్ ఉత్సవ కమిటీలకు చెందిన సభ్యులు సుమారు వంద మంది ఈ కార్యక్రమాన్ని నిర్వహించి అందరి మన్ననలను చూరగొన్నారు.

## 1 నుంచే గ్రాడ్యుయేట్ ఎన్నికల ఓటర్ నమోదు

**ఆదోనిలీగల్, అక్టోబర్04, ప్రభాతవార్త ;** ఈనెల 1వ తేదీ నుంచే గ్రాడ్యుయేట్ ఎన్నికల ఓటర్ నమోదు ప్రక్రియ ప్రారంభమయ్యింది. డిగ్రీ, ఇంజనీరింగ్, డిగ్రీకి సమానమైన డిప్లొమా, ఓపెన్ డిగ్రీ, ఎంబీబీఎస్, అగ్రికల్చర్, ఆయుర్వేదిక్ డిగ్రీ పట్టభద్రులు అర్హులు. ఓటర్లు 2019 అక్టోబర్ 30 నాటికి పట్టభద్రులై ఉండాలి. గ్రాడ్యుయేట్ ఓటర్‌గా నమోదవుటకు కాలపరిమితి 2022 అక్టోబర్ 1 నుంచి నవంబర్ 7వ తేదీ వరకు మాత్రమే అవకాశం. దరఖాస్తుకు కావాల్సిన ఫారం 18, డిగ్రీ ప్రొవిజనల్ సర్టిఫికెట్ (అటెస్టెడ్) ఆధార్‌కార్డు, ఓటర్ ఐడీ, పాస్ పోర్టు సైజు ఫోటోతో జత చేయాల్సి ఉంటుంది. దరఖాస్తు ఫారం-18ను పూర్తి చేసి ఆర్డీఓ లేదా ఎమ్మార్వో కార్యాలయాల్లో మిగిలిన పత్రాలను జత చేసి అందజేయాలి. ఆన్‌లైన్‌లో సీఈఓఆంధ్ర డాట్ ఎన్ఐసీ డాట్ ఇన్ ద్వారా కూడా నమోదు చేసుకోవచ్చు. గతంలో ఉన్న ఓటర్ లిస్టు మొత్తం రద్దు చేశారు. కావునా ప్రతిఒక్కరు కొత్తగా ఓటు నమోదు చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

## బండ్ల గణేష్ నోరు అదుపులో ఉంచుకో...

**ఆదోనిలీగల్, అక్టోబర్04, ప్రభాతవార్త ;** అయ్యా బండ్ల గణేష్ నీ నోరు అదుపులో పెట్టుకుంటే మంచిదని ఓ ప్రముఖ వీడియో ఛానల్‌లో ఉప్పర సోది అనే నామవాచకం పలకడం మంచిది కాదని, మాకంటూ ఒక కులం మా జాతి ఉప్పర(సగర) రాష్ట్ర నలుమూలల నందు క్యాస్ట్ పేరుగాంచిందని ఉప్పర సంఘం నాయకులు తెలిపారు. ఈ మేరకు మంగళవారం వారు విలేకరులతో మాట్లాడుతూ మీరు ప్రముఖ నిర్మాత అయ్యి ఉండి మా క్యాస్ట్ గురించి తెలియదనడం ఎంతవరకు సమంజసమో అర్థం కావడం లేదన్నారు. బండ్లగణేష్ మీరు త్వరలోనే తప్పకుండా ఒక వీడియో చేసి సమాధానం చెప్పాలని, లేనిపక్షంలో రాష్ట్రం మొత్తం పైన ఆందోళన చేపడతామని, మీపైన రాష్ట్రవ్యాప్తంగా కేసులు పెట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. కాబట్టి మీరు తప్పకుండా ఎంత తొందరగా ఒక వీడియో చేసి సోషల్ మీడియాలో పోస్టు చేయాలని సూచించారు.

## తుగ్గలి,జొన్నగిరి పోలీస్‌స్టేషన్లలో ఆయుధాల పూజ

**తుగ్గలి,అక్టోబరు 4,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన తుగ్గలి,జొన్నగిరి పోలీస్‌స్టేషన్లలో ఆయుధపూజలు నిర్వహించారు. విజయదశమి పండుగను పురస్కరించుకుని వ్యాపారులు, ఉద్యోగస్తులు ఇతరవృత్తి పని వారంతా తాము ఉపయోగించే పనిముట్లను, యంత్రాలను,వాహనాలను శుభ్రం చేసుకుని ఆయుధ పూజలు చేయడం ఆనవాయితీగా వస్తుంది. ఇలా చేయడం వల్ల దోష నివారణ జరిగి చేసే పనులు విజయవంతం అవుతాయని విశ్వసిస్తుంటారు. అందులో భాగంగానే శుక్రవారం తుగ్గలి,జొన్నగిరి పిఎస్‌లలో ఉపయోగించే తుపాకులు,వాహనాలకు ఎస్ఐలు మల్లికార్జున,రామాంజనేయులు సంప్రదాయబద్ధంగా దుర్గమాతకు వేద పండితులతో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మల్లికార్జున,రామాంజనేయులు మాట్లాడుతూ విజయదశమి రోజున ఏ కార్యక్రమం చేపట్టినా ఆ దేవుడి ఆశీస్సులు ఉంటాయని కత్తిమీద సాములాంటి వృత్తిలో ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ పోలీసులు సేవలు అందిస్తున్నారన్నారు. పోలీస్ స్టేషన్‌లు ఆధునిక దేవాలయాలుగా మారాలని ఎవరు సహాయం కోసం వచ్చినా పోలీసులు వారికి జాతి,కుల,మత వివక్ష లేకుండ సహాయం చేయాలని పోలీస్ సిబ్బందికి ఎస్ఐలు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో తుగ్గలి ఏఎస్ఐ నరసప్ప,హెడ్‌కానిస్టేబుల్ లక్ష్మీ నారాయణ,కానిస్టేబుల్ షబ్బీర్,వినోద్,లక్ష్మణ్,జొన్నగిరి హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు,కానిస్టేబుల్ మదన్‌లతో పాటు పలువురు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆయుధ పూజ నిర్వహిస్తున్న పోలీసులు

## మహిశాసుర మర్ధిని అలంకరణలో అమ్మవారు

**పత్తికొండ,అక్టోబరు 4,ప్రభాతవార్త :** పట్టణంలో శ్రీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో అమ్మవారిని మహిశాసుర మర్ధిని అలంకరణలో మంగళవారం భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారు తొమ్మిది రేయింబవళ్లు దానవుడిపై మహాసంగ్రామం చేసి విజయం సాధించారు. అందుకే ఉపాసకులు,భక్తులు 9రోజులు భక్తిశ్రద్ధలతో ఆరాదిస్తారు. ఈ సమయంలో 2-10సం॥ల మధ్య వయసు గల బాలికలను అమ్మకు ప్రతిరూపంగా పూజించి నూతన వస్త్రాలు సమర్పించారు. దీనినే కుమారీపూజ అంటారు. రెండేళ్ల వయసు గల శిశువును కుమారి,మూడేళ్ల చిన్నారిని త్రిమూర్తి,నాలుగేళ్ల పాపను కళ్యాణి,అయిదేళ్ల బాలికను రోహిణి,ఆరేళ్ల బాలికను కాళిక,ఏడేళ్ల బాలికను చండిక, ఎనిమిదేళ్ల బాలికను శాంభవి,తొమ్మిదేళ్ల బాలికను దుర్గ,పదేళ్ల బాలికను సుభ్రద్ర అని వ్యవహరి స్తారు. ఈ పూజల వల్ల కష్టాలు తొలగిపోయి అనుకున్నవి నెరవేరతాయని భక్తుల విశ్వాసం.

## త్వరితగతిన ప్రతిఒక్క రైతు ఈకెవైసి చేసుకోవాలి

సురేష్‌బాబు, వ్యవసాయాధికారి

**దేవనకొండ,అక్టోబరు 4,ప్రభాతవార్త :** పంటనమోదు చేసుకున్న ప్రతిరైతు త్వరితగతిన ఈకెవైసి చేయించుకోవాలని మండల వ్యవసాయాధికారి సురేష్‌బాబు సూచించారు. మంగళవారం ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ రైతులందరు త్వరితగతిన ఈకెవైసి చేయించుకోవాలని ఈకెవైసి చేయించుకుంటేనే ప్రభుత్వ పథకాలు వర్తిస్తాయని లేకుండ ప్రభుత్వ పథకాలు వర్తించవని తెలియజేశారు.

## ప్రతిఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**దేవనకొండ,అక్టోబరు 4,ప్రభాతవార్త :** ప్రతిఒక్కరు తమ చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మలేరియా సబ్ యూనిట్ అధికారి సాయి బాబా సూచించారు. మంగళవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు దోమల వల్ల కలుగు వ్యాధులు మరియు పరిసరాల శుభ్రత తెలియజేసే పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడకుండ వైద్య సిబ్బంది ముందస్తుగా ప్రజలకు తగు జాగ్రత్తలు తెలియపరచాలన్నారు. ముఖ్యంగా గ్రామాల్లోని ప్రతి సచివాలయం నందు అలాగే సబ్‌సెంటర్ నందు దోమల వల్ల కలిగే వ్యాధులు మరియు పరిసరాల పరిశుభ్రత పోస్టర్లను తప్పనిసరిగా ప్రదర్శించాలని కోరారు.

పోస్టర్లు విడుదల చేస్తున్న మలేరియా సబ్‌యూనిట్ అధికారి

## బడుగులను చైతన్య పరచడమే లక్ష్యం..!

**ఆదోని,అక్టోబరు 4,ప్రభాతవార్త :** బడుగు,బలహీన వర్గాలను చైతన్య పరచడమే లక్ష్యంగా పనిచేస్తామని ఎస్‌సి,ఎస్‌టి,బిసి,మైనార్టీల ఐక్యవేదిక కన్వినర్ నాగరాజు,కోకన్వినర్ న్యాయవాది చంద్రయ్యలు తెలిపారు. మంగళవారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 75ఏళ్లు గడిచినా రాజ్యాంగ ఫలాలు బడుగు,బలహీన వర్గాల చెంతకు చేరడం లేదన్నారు. నిరక్షరాస్యత,ఐక్యత లేకపోవడం,చైతన్యం లేని కారణంగా చట్టంలో పేర్కొన్న హక్కులు అధికారాలు పొందలేని దుస్థితిలో ఉన్నారన్నారు. తమ వేదిక ఆద్వర్యంలో గ్రామ,గ్రామాన పర్యటన చేసి బడుగు,బలహీన వర్గాల వారిని సంప్రదించి రాజ్యాంగంలో బాబాసాహెబ్ అంబేద్కర్ రూపొందించిన అవకాశాలను వివరిస్తామన్నారు. బడుగు,బలహీన వర్గాల అభివృద్ధే లక్ష్యం అంటూ రాజకీయ పార్టీలు మభ్యపెడుతూ ఓటు బా ్యంకుగా ఉపయోగించుకుంటున్నారన్నారు. చైతన్య పరచి ప్రశ్నించే వారిగా తీర్చిదిద్దుతామని తెలిపారు. నేడు తమ వేదిక దిశ,దశ వివరిస్తామని వెల్లడించారు.

మాట్లాడుతున్న న్యాయవాది చంద్రయ్య

## పోలీసు కార్యాలయంలో ఘనంగా ఆయుధపూజ

**చిప్పగిరి,అక్టోబరు 4,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన చిప్పగిరి పోలీస్‌స్టేషన్ కార్యాలయంలో ఎస్ఐ మల్లికార్జున ఆద్వర్యంలో విజయదశమి పురస్కరించుకుని దుర్గామాతకు వేదపండితులు ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. పోలీస్‌స్టేషన్‌లో ఉన్న ఆయుధాలతో పాటు వాహనాలకు పూజలు చేశారు. వేదపండితులతో ఆశీర్వాదం పొందిన అనంతరం ఎస్ఐ మల్లికార్జున మాట్లాడుతూ దుర్గామాత ఆశీస్సులు ప్రతిఒక్కరిపై ఉండాలని మంచి పంటలు పండి ప్రజలు ఎల్లవేళల సుఖసంతోషాలతో ఉండాలని ఆ దుర్గామాతను వేడుకున్నారు. అలాగే కుందనగుర్తి గ్రామంలో సుంకులమ్మ దేవాలయంలో సోమేశ్వరస్వామి ఆద్వర్యంలో దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా హోమం కాల్చి ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రజలకు అన్నదాన ప్రసాదాలను అందచేశారు. ప్రజలు పాడిపంటలతో సంతోషంగా ఉండాలని,దేవి చల్లనిచూపు ప్రజలపై ఎల్లవేళలా ఉండాలని హోమం జరిపించినట్లు సోమేశ్వర స్వామి తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది,మహిళా పోలీసులు పాల్గొన్నారు.

దేవాలయంలో హోమం నిర్వహిస్తున్న దృశ్యం

## వ్యాధి నిరోధక వ్యాక్సిన్ వేయించుకోవాలి

- రిలయన్స్ ఫౌండేషన్,ఆర్‌డిపి సంస్థ ప్రతినిధి నాగరాజు

**హొళగుంద,అక్టోబరు 4,ప్రభాతవార్త :** పశువులు ముద్ద చర్మపు వ్యాధి బారిన పడకుండ వ్యాధి నిరోధక వ్యాక్సినేషన్ వేయించుకోవాలని రిలయన్స్ ఫౌండేషన్,ఆర్‌డిపి సంస్థల ప్రతినిధి నాగరాజు,పశువైద్యాధికారి సోమశేఖర్‌గౌడ్‌లు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని హెబ్బటం గ్రామంలో పశుసంవర్ధక శాఖ మరియు రిలయన్స్ ఫౌండేషన్ ఆద్వర్యంలో పశువులు ముద్ద చర్మపు వ్యాధి నిరోధక వ్యాక్సినేషన్ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ వ్యాధి తీవ్రత గుజరాత్,కర్ణాటక రాష్ట్రంలో అధికంగా ఉందన్నారు. ముందు జాగ్రత్త చర్యలుగా వ్యాధినిరోధక వ్యాక్సినేషన్ మన పశువులకు కూడ వేసుకోవాలని సూచించారు. ఇందులో భాగంగా హెబ్బటం గ్రామంలో పశువులకు వ్యాక్సినేషన్ కార్యక్రమం చేపట్టామన్నారు. పశువులు ఉన్న రైతులందరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్ శ్రీనివాసులు,రైతులకు సీజనల్ వ్యాధులపై సలహాలు,సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో చిన్నఈరన్న,జిలాన్, అయ్యాలప్ప,గ్రామరైతులు పా

## రాష్ట్ర ప్రజలందరు సుఖసంతోషంగా ఉండాలి

:- రాష్ట్ర ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు
:- మంత్రి గుమ్మనూరు జయరాం

ఆయుధ పూజలో పాల్గొన్న మంత్రి గుమ్మనూరు

**ఆలూరు,అక్టోబరు 4,ప్రభాతవార్త :** రాష్ట్రంలోని ప్రజలందరు సుఖసంతోషాలతో ఉండాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం అన్నారు. మంగళవారం పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో పోలీసు ఆయుధపూజ కార్యక్రమానికి మంత్రి గుమ్మనూరు జయరాం,ఆలూరు వైకాపా ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణస్వామిలు ముఖ్యఅతిథులుగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మూడేళ్ల సుపరిపాలన స్వర్ణయుగంలా ఉందన్నారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు అభివృద్ధి,సంక్షేమ పథకాలు అందిస్తున్నారన్నారు. ఏ రాష్ట్రంలో లేని అభివృద్ధి సంక్షేమ పథకాలు మన రాష్ట్రంలో ప్రవేశపెట్టి అర్హులైన ప్రతిఒక్కరికి గడప వద్దకు అందచేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. ఆలూరు నియోజకవర్గ ప్రజలందరు కూడ విజయదశమి పండుగను తమ కుటుంబ సభ్యులతో సుఖసంతోషాలతో మంత్రి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మంత్రి జయరాం తనయుడు,వైసిపి యువనేత గుమ్మనూరు ఈశ్వర్,మంత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నంద్యాల జిల్లా ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు

### -జిల్లా కలెక్టర్

**నంద్యాల, అక్టోబర్ 4, ప్రభాతవార్త:** రాక్షసశక్తిపై దేవతాశక్తి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే విజయదశమి పండుగను పురస్కరించుకొని జిల్లా ప్రజలందరికి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా కలెక్టర్ డా.మనజీర్ జిలాని సామూన్ అధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమంలో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి అంజద్‌బాష, ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి, జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి, జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య, నంద్యాల ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్‌బాష, ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి, మార్క్‌ఫెడ్ చైర్మన్ పిపి నాగిరెడ్డి, డిఐజి ఆర్ఓ జయరావు, మ్లలఖార్జున, సిబ్బంది జిల్లా ప్రజలకు విజ యదశమి శుభాకాంక్షలు తెలిపారు. నవరాత్రుల్లో భాగంగా శక్తి స్వరూపిని అయిన అమ్మవారిని తొమ్మిదిరోజుల పాటు భక్తిశ్రద్ధలతో పూజిస్తారని పదవరోజు దశమితో విజయానికి సంకేతంగా దసరపండుగను ఆనందోత్సవాలతో జరుపుకుంటారు. పండుగ సందర్భంగా జిల్లా ప్రజలందరికి ధాన్యం, ధైర్యం, అభయం, విజయం, ఆరోగ్యం, విద్య, సంతానం, సౌభాగ్యం, అయురారోగ్యాలను కలుగచేయాలని అన్ని రంగాల్లో సమగ్ర అభివృద్ధి సాధించాలని వారు అకాంక్షించారు.

## వెబ్‌సైట్‌లో సీనియార్టీ జాబితా సరిచూసుకొండి

**కర్నూలు విద్య, అక్టోబర్ 4, ప్రభాతవార్త:** ప్రభుత్వ మరియు జిల్లా పరిషత్ యాజమాన్యంలోని గ్రేడ్-2 ప్రధానోపాధ్యాయులు మరియు పాఠశాలల సహాయ పోస్టులకు పదోన్నతుల నిమిత్తం ప్రొవిజనల్ సీనియార్టి జాబితాను కమిషనర్ అఫ్ స్కూల్ ఎడ్యూకేషన్ అధికార వెబ్‌సైట్ నందు పొందపంచడమైంది. సీనియారిటి నందు పేర్లు గల ఉపాధ్యాయులందరు వారి సీనియార్టి జాబితాను సరిచూసుకొని వాటిపై అభ్యంతరాలుంటే 07-10-2022, 08-10-2022న తమ అభ్యంతరాన్ని అన్‌లైన్‌లో మాత్రమే సమర్పించవలెను. ఉపాధ్యాయుడు మూడు సార్లు మాత్రమే తమ అభ్యంతరాన్ని సమర్పించటకు అన్‌లైన్ నందు అవకాశం కల్పించడమైంది. సీనియార్టి జాబితా నందు పేర్లుగల ఉపాధ్యాయులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని తమ సీనియార్టిని సరిచూసుకోవాల్సిందిగా తెలయజేయడమైంది.

## ఐచర్ లారీ ఢీకొని ఆటో బోల్తా - ఇద్దరికిగాయాలు

**ఆలూరు రూరల్,అక్టోబరు 4,ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఎ గోనెహాలు గ్రామ సమీపంలో మంగళవారం ఐచర్ లారీ ఢీకొని ట్రాలీ ఆటో బోల్తా పడి ఇద్దరికి గాయాలైన సంఘటన చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు తుంబళబీడు గ్రామానికి చెందిన రైతు హనుమంతు పత్తిని విక్రయించేందుకు తమ గ్రామానికి చెందిన టాటాఏసి ట్రాలీ ఆటోలో పత్తిని ఆదోనికి తీసుకెళ్తుండగా కర్ణాటక నుండి ఆదోని వైపు వస్తున్న ఐచర్ లారీ వెనుక నుండి ఢీకొనడంతో ట్రాలీ ఆటో ఒక్కసారి ముళ్లకంపల్లో బోల్లాపడిందన్నారు. ట్రాలీ ఆటోలో ఉన్న రైతు హనుమంతు,డ్రైవర్ దేవేంద్రప్పలకు గాయాలయ్యాయి. వీరిని ఆలూరు ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.

బోల్తా పడిన పత్తి ఆటో

## భూ హక్కు పత్రం పకడ్బందీగా ఉండాలి - జిల్లా కలెక్టర్ పి కోటేశ్వరరావు

**కర్నూలు, అక్టోబర్ 04,ప్రభాతవార్త :** వైయస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు భూ రక్ష పథకం కింద జిల్లాకు చేరిన భూహక్కు పత్రం లో వివరాలను పకడ్బందీగా పరిశీలన చేయాలని జిల్లా కలెక్టర్ పి. కోటేశ్వరరావు అధికారులను ఆదేశించారు.వై.యస్.ఆర్ జగనన్న శాశ్వత భూ హక్కు మరియు భూ రక్ష పథకం కింద జిల్లాకు వచ్చిన భూహక్కు పత్రాల తనిఖీ ప్రక్రియ కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియం లో జరుగుతున్న సందర్భంగా మంగళవారం జిల్లా కలెక్టర్ పరిశీలించారు.. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూ హక్కు పత్రంలో రైతు పేరు, తండ్రి పేరు,ఆధార్ నంబర్, విస్తీర్ణం, భూమి స్వభావము, మ్యాప్, మొబైల్ నెంబర్ తదితర వివరాలన్నీ కచ్చితంగా ఉన్నాయా లేదా పరిశీలించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. భవిష్యత్తులో రైతులకు ఇబ్బంది లేకుండా అన్ని వివరాలు కచ్చితంగా ఉండేలా ఏ ఒక్క తప్పు ఉండకూడదని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 472 గ్రామాలకు గాను 68 గ్రామాల్లో రీ సర్వే పూర్తయిందని తెలిపారు. ప్రస్తుతం 63 గ్రామాల డేటా రాష్ట్రస్థాయికి పంపడం జరిగిందని, అందుకు సంబంధించి మొదటి విడతలో 92276 ఎకరాల విస్తీర్ణానికి సంబంధించి 35301 భూ హక్కు పత్రాలు జిల్లాకు వచ్చాయన్నారు .ఈ పత్రాలను జిల్లా స్థాయిలో ప్రాథమికంగా ఫోటో మిస్ మ్యాచ్, జెండర్ మిస్ మ్యాచ్, తదితర మిస్సింగ్ ఇన్ఫర్మేషన్ ను పరిశీలించడం జరుగుతోందని కలెక్టర్ తెలిపారు.. జిల్లాస్థాయిలో ప్రాథమిక పరిశీలన తర్వాత మండలాలకు పంపించి, అక్కడ పత్రాలను సూక్ష్మస్థాయిలో పరిశీలన చేయడం జరుగుతుందన్నారు . ఈనెల 6 ,7, 8 తేదీల్లో జిల్లా పరిషత్ మీటింగ్ హాల్లో అన్ని మండలాలకు సంబంధించిన తహసిల్దార్ డిప్యూటీ తహసిల్దార్ విఆర్వో విలేజ్ సర్వేయర్ విలేజ్ రెవెన్యూ అసిస్టెంట్లు కలిగిన టీములను సంబంధిత రికార్డులతో షెడ్యూలు ప్రకారం హాజరయ్యేలా ఆదేశాలు జారీ చేశామన్నారు.. ఒక్క తప్పు కూడా దిర్లకుండా

ఒక మండలం పత్రాలను, ఇంకో మండల టీము వెరిఫై చేయించడం జరుగుతుందని కలెక్టర్ వివరించారు..వారం లోపు ఈ ప్రక్రియ పూర్తి చేసేందుకు పకడ్బందీ గా చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ వివరించారు.. కలెక్టర్ వెంట డి ఆర్ వో నాగేశ్వర రావు,కలెక్టరేట్ తహసీల్దార్ శ్రీనాథ్ తదితరులు ఉన్నారు .

## జిల్లా ప్రజలకు విజయ దశమి శుభాకాంక్షలు

రాష్ట్ర ఆర్థిక శాఖా మంత్రి మరియు జిల్లా ఇంఛార్జి మంత్రి బుగ్గన రాజేంద్ర నాథ్, రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం, జిల్లా కలెక్టర్ పి కోటేశ్వరరావు జిల్లా ప్రజలకు విజయ దశమి శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయమే విజయ దశమి స్ఫూర్తి అని, ప్రజలందరూ ఆనందోత్సాహాలతో పండుగను జరుపుకోవాలని, ప్రతి ఒక్క కుటుంబం సుఖ సంతోషాలతో వర్ధిల్లేలా ఆ దుర్గా మాత ఆశీస్సులు ఉండాలని వారు ఆకాంక్షించారు..

# తప్పొప్పులు లేని ఓటర్ల జాబితా సిద్ధం చేయండి

### -బూత్‌స్థాయి ఎజెంట్లను రాజకీయ పార్టీలు నియమించుకోవాలి - డిఆర్వో

**నంద్యాల విద్య, అక్టోబర్ 4, ప్రభాతవార్త:** జిల్లాలో గుర్తింపుపొందిన రాజకీయపార్టీ బూత్‌స్థాయి ఏజెంట్లను నియమించుకోవాలని జిల్లా ఇన్‌చార్జి రెవిన్యూ అధికారి మల్లిఖార్జుడు అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులను కోరారు. మంగళవారం కలెక్టరేట్‌లోని విడియోకాన్ఫరెన్స్ హాల్‌లో ప్రత్యేక ఓటర్ల సవరణ నమోదు పోలింగ్‌స్టేషన్ల చేర్పులు, మార్పులు, రాజకీయ పార్టీల ప్రతినిధులతోల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం అదేశాల మేరకు ఓటర్ల సౌకర్యార్థం పోలింగ్‌స్టేషన్ల మార్పులకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఆళ్లగడ్డ నియోజకవర్గంలో 295 పోలింగ్‌స్టేషన్‌లు, శ్రీశైలంలో 225, నందికోట్కూరులో 245, బనగానపల్లెలో 277, నంద్యాల్లో 271, డోన్‌లో 291 పోలింగ్‌స్టేషన్లల వెరసి మొత్తం 1604 పోలింగ్‌స్టేషన్లను ఏర్పాటు చేశామన్నారు. 25 పోలింగ్ కేంద్రాల ముఖప త్రం మార్పులకు సంబంధించి రాజకీయ పార్టీలు తమ అభిప్రాయాలు తెలపాలని కోరారు. ఓటర్ల నమోదు సవరణకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న ఫారం-6, 6ఎ, 6బి, మరియు 7, 8 వివరాల సేకరణలకు సహకరించాలని రాజకీయ పార్టీలను కోరారు. ఓటర్ల జాబితాలోని ఓటర్ల అధార్ అనుసంధానికి తోడ్పాటు అందించాలి ందిగా సూచించారు. ఎమ్మెల్సీ ఓటింగ్ ప్రక్రియకు సంబంధించి డిగ్రీ పట్టభద్రుల ఫారం-18 నందు ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ కోసం ఫారం-19 నందు ఈనెల 5 నుంచి నవంబర్ 7 వరకు నమోదుచేసుకోవాల్సిందిగా కోరారు. సమావేశంలో నంద్యాల, డోన్, ఆత్మకూరు, నందికోట్కూరు, ఆళ్లగడ్డ, బనగానపల్లె, శ్రీశైలం నియోజకవర్గాల ఓటర్ల రిజిస్ట్రేషన్ అధికారులు, అసిస్టెంట్ రిజిస్ట్రేషన్ అధికారులు పాల్గొన్నారు.

# 'వైసీపీ హాయంలో సంక్షేమ పథకాల జాతర - ఎమ్మెల్యే కాటసాని'

:- బందార్లపల్లెలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం

,ప్రజలకు కరపత్రాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే, జడ్పీచైర్మేన్

**బందార్లపల్లె(కొలిమిగుండ్ల), అక్టోబరు 4, ప్రభాతవార్త :** వైసీపీ ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత ప్రజలకు సంక్షేమ పథకాల జాతర కొనసాగుతోందని బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, జిల్లా పరిషత్ చైర్మేన్ ఎర్రబోతుల పాపిరెడ్డి పెర్కొన్నారు. మంగళవారం మండలంలోని బందార్లపల్లె గ్రామంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ స్వర్ణలత, శివరామిరెడ్డి, గ్రామ వైసీపీ నేతలు రామచంద్రుడు, నాగభూషణం తదితరులు ఎమ్మెల్యే, జడ్పీచైర్మేన్‌కు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం గ్రామంలోని ఇంటింటికీ తిరిగి ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలపై ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి వారినే అడిగి తెలుసుకున్నారు. పథకాలను అందని వారిని గుర్తించి, వారికి అందాల్సిన ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలని ప్రభుత్వ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గడపకూ సంక్షేమ పథకాలు అందించిన ఘనత ముఖ్యమంత్రి వైస్ జగన్‌మోహన్‌రెడ్డి దేనని ఎమ్మెల్యే కాటసాని పెర్కొన్నారు. పార్టీలకతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ, ఎటువంటి అవినీతి, లంచాలకు తావు లేకుండా సంక్షేమ పథకాలు అందించిన ఘనత తమదేనన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఆల్‌ఫ్రెడ్, ఎంపిడిఒ సుబ్బరాజు, వైసీపీ మండల కన్వీనర్ అంబటి గుర్విరెడ్డి, కామిని తిమ్మారెడ్డి, పేరం సత్యనారాయణరెడ్డి, వైస్ ఎంపిపి క్రిష్ణారెడ్డి, ఈశ్వరయ్య పలువురు వైసీపీ నాయకులు, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

## కర్నూలు అసెంబ్లీ బీఎస్‌పి ఇంచార్జ్‌గా అరుణ్ కుమార్

**కర్నూలు విద్య,అక్టోబరు 4,ప్రభాతవార్త :** బహుజన సమాజ్ పార్టీ (బీఎస్‌పి) కర్నూలు అసెంబ్లీ ఇంచార్జ్‌గా అరుణ్ కుమార్‌ను నియమించినట్లు బీఎస్‌పి జిల్లా అధ్యక్షులు జి.సుధాకర్ తెలిపారు. రాబోయే ఎన్నికల్లో కర్నూలు అసెంబ్లీలో బహుజన్ సమాజ్ పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని అధ్యక్షులు ఈ సందర్భంగా సూచించారు. అలాగే నూతనంగా ఎన్నికైన కర్నూలు అసెంబ్లీ ఇంచార్జ్ అరుణ్ కుమార్ జిల్లా కమిటీ నిర్ణయించిన భాద్యతలను క్రియాశీలకంగా శక్తి వంచన లేకుండా పనిచేస్తూ కర్నూలు అసెంబ్లీలో బీఎస్‌పీ జెండా ఎగర వేసేందుకు కృషి చేయాలన్నారు. అసెంబ్లీ ఇంచార్జ్‌గా ఎన్నుకున్నందుకు రాష్ట్ర అధ్యక్షులు పరంజ్యోతి,రాష్ట్ర కోఆర్డినేటర్ ఆర్‌జె మాల్లేకల్,జిల్లా అధ్యక్షులు జి.సుధాకర్‌లకు అరుణ్ కృతజ్ఞతలు తెలిపారు.

## రాజ్యాంగ పరిరక్షకులకు సంపూర్ణ మద్దతు

**కర్నూలు విద్య,అక్టోబరు 4,ప్రభాతవార్త :** రాజ్యాంగ పరిరక్షకులకు తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని ఏపి లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు కైలాష్ నాయక్ తెలిపారు. మంగళవారం స్థానిక మౌర్యాన్ హోటల్‌లో భారత్ జోడో పేరుతో రాహుల్ గాంధీ చేపట్టిన పాదయాత్రకు సంబంధించి కర్నూలు విచ్చేసిన కాంగ్రెస్ పార్టీ మాజీ కేంద్ర మంత్రులు దిగ్విజయ సింగ్,జయరాం,రమేష్, కేవీపి రామచందర్ రావు,కొప్పుల రాజు,ఉమేష్ చాంది,ఆంధ్రప్రదేశ్ ఏఐసి రాష్ట్ర అధ్యక్షులు సాకే శైలజనాథ్ తదితరులను ఆంధ్రప్రదేశ్ లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు ఆర్ కైలాస్ నాయక్ బృందం మర్యాద పూర్వకంగా కలిసి తమ మద్దతును తెలిపారు. ఈ సందర్భంగా కైలాస్ విలేకరులతో మాట్లాడుతూ రాహుల్ గాంధీ రాజకీయాలకు అతీతంగా రాజ్యాంగ రక్షణ కోసం దేశంలో ప్రబలుతున్న మత విద్వేషాలను తగ్గించి రాజ్యాంగ శృతితో ప్రజలు జీవించే విధానం వైపు మళ్ళించే ప్రక్రియ కోసం నిర్వహిస్తున్న భారత జోడో యాత్రకు ఆల్ ఇండియా లంబాడి హక్కుల పోరాట సమితి ఆంధ్రప్రదేశ్ కమిటీ తరపున పూర్తి మద్దతు తెలుపుతున్నామని తెలిపారు. అదేవిధంగా భారతదేశానికి స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న తరుణంలో ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనార్టీ ప్రజలు కాస్తయినా రాజ్యాంగ హక్కులు అనుభవిస్తున్నారంటే అది కూడా పేపర్ పూర్వకంగా అయినా మైనార్టీ ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. ప్రస్తుతం కేంద్రంలో మోడీ బీజేపి ఆర్ఎస్ఎస్ ప్రభుత్వాలు వచ్చిన తర్వాత రాజ్యాంగ స్ఫూర్తిగా కాకుండా విరుద్ధంగా పనిచేయడం వలన దేశంలోని ప్రజల మధ్య విద్వేషాలు పెరుగుతున్నాయని ఈ విద్వేషాలు తగ్గించడం కోసం రాహుల్ గాంధీ చేస్తున్నటువంటి భారతదేశ జోడోయాత్ర ఈ నెలలో ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపూర్ జిల్లా నుండి కర్నూలు జిల్లాలోని ఆలూరు,ఆదోని,మంత్రాలయం ప్రాంతాలలో పాదయాత్ర జరుగుతున్నందున రాహుల్ గాంధీ భారత్ జోడో పాదయాత్రకు మద్దతు ఇచ్చేందుకు నిర్ణయించామన్నారు. అలాగే ఆంధ్రప్రదేశ్‌లోని ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనారిటీ కులాలు,కుల సంఘాలు,ప్రజలు వేలాదిగా రాహుల్ గాంధీ చేపట్టినటువంటి భారతదేశంలో పాదయాత్రకు తరలివచ్చి రాజ్యాంగాన్ని కాపాడుకునే దిశగా అతని పాదయాత్రకు మద్దతు తెలుపుదామని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ నాయకులను కలిసిన వారిలో బంజారా నాయకులు కాళ్లు నాయక్,రాము నాయక్,శంకర్ నాయక్,బాలు నాయక్‌లు ఉన్నారు.

## ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి

**కల్లూరు,అక్టోబర్4,ప్రభాతవార్త:** పాణ్యం నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి దసరా శుభాకాంక్షలు తెలిపారు.దేవిశరన్నవరాత్రులలో భాగంగా ఆలయాలలోని అమ్మవార్లకు ప్రత్యేక అలంకరణలలో అలంకరించి వివిధ రూపాలల్లో అమ్మవారికి పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకుంటున్న ప్రజలు దసరా పండుగను కూడా భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి ఆకాక్షించారు.రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని,రైతులకు మంచి పంటలు పండి సుభిక్షంగా ఉండాలని ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి కోరుకున్నారు.

## శ్రీ మద్దిలేటి లక్ష్మినరసింహస్వామికి పట్టువస్త్రాలు సమర్పించిన డోన్ డీఎస్పీ దంపతులు

**బేతంచెర్ల,అక్టోబర్4,ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఆర్ఎస్ రంగాపురం గ్రామ శివార్లలో వెలసిన శ్రీ మద్దిలేటి లక్ష్మినరసింహ స్వామి,శ్రీ మహాలక్ష్మి అమ్మవార్లకు డోన్ డీస్పీ శ్రీనివాసరెడ్డి దంప తులు మంగళవారం పట్టువస్త్రాలను చైర్మన్ సి.హెచ్.లక్ష్మిరెడ్డి,వైసీపీ నాయకులు బాబుల్‌రెడ్డి,చంద్రారెడ్డి,ఎంపిపి బుగ్గన నాగభూషణంరెడ్డిలతో కలిసి సమర్పించారు.స్వామివారికి ప్రత్యేక పూజల అనంతరం అమ్మవారికి సహస్రదీపాలంకరణ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు బుగ్గన చంద్రారెడ్డి,ధర్మకర్తలు,పలువురు ప్రముఖులు,భక్తులు పాల్గొన్నారు.

## అశ్వవాహనంపై శ్రీస్వామిఅమ్మవార్లు.. సిద్ధిదాయిని అలంకారంలో అమ్మవారు

**శ్రీశైలంప్రాజెక్టు,అక్టోబర్04,ప్రభాతవార్త :** శ్రీశైలక్షేత్రంలో వైభవంగా జరుగుతున్న దసర మహోత్సవాల తొమ్మిదవ రోజైన మంగళవారంనాడు అమ్మవారికి ప్రాతకాల పూజలు,విశేషకుంకుమార్చనలు,నవావరణార్చనలు,జపానుష్ఠానాలు,పారాయణలు, సూర్య నమస్కారములు,చండీహోమం,పంచాక్షరి,బ్రామరి,బాలా జపానుష్ఠానములు,చండీపారాయణ,చతుర్వేద పారాయణలు,కుమారి పూజలు జరిపించబడ్డాయి. అదే విధంగా రుద్రహోమం,రుద్రయాగాంగ జపములు,రుద్రపారాయణలు జరిపించబడ్డాయి.అదే విధంగా ఈ సాయంకాలం జపములు,పారాయణలు, నవావరణార్చన,కుంకుమార్చన,చండీహోమం జరిపించబడ్డాయి.ఈక్రమంలోనే రాత్రి 9 గంటల నుండి కాళరాత్రిపూజ,అమ్మవారి ఆస్థానసేవ,సువాసినీపూజలు జరిగాయి.

**కుమారి పూజ:-**దసరా మహోత్సవాలలో బాగంగా ప్రతిరోజు కుమారి పూజలు నిర్వహించడం జరుగుతుంది.ఈ కుమారి పూజలో రెండు సంవత్సరాల నుంచి పదిసంవత్సరాల వయస్సు ఉన్న బాలికలను పూలు,పండ్లు,నూతన వస్త్రాలను సమర్పించి పూజించడం జరిగింది.కుమారిపూజ నవరాత్రి ఉత్సవాలలో ఒక ముఖ్యమైన సంప్రదాయం.

**సిద్ధిదాయిని అలంకారంలో అమ్మవారు:-**ఈ నవరాత్రి మహోత్సవాలలో చేయబడుతున్న నవదుర్గ అలంకారంలో భాగంగా శ్రీఅమ్మవారి ఉత్సవమూర్తిని సిద్ధిదాయిని స్వరూపంలో అలంకరింపజేయడం జరిగింది.సిద్ధిదాయినిదేవి అమ్మవారు చతురాబ్జాలు కలిగి ఉండి కుడివైపున చక్రము,గద,ఎడమవైపున శంఖము పద్మాలను ధరించి ఉంటుంది.ఈ దేవిని ఉపాసించడం వల్ల అణిమ,మహిమ,లఘిమ మొదలగు అష్ట(ఎనిమిది) సిద్ధులను పొందవచ్చునని చెప్పబడింది.సర్వదేవతలు,యక్షులు,గంధర్వులు,ఈ దేవిని సదా సేవిస్తుంటారని పండింతులు పేర్కంటున్నారు.ఈ అమ్మవారిని పూజించడం వల్ల కోరిన కోర్కెలన్ని నెరవేరుతాయని చెబుతారు.

**అశ్వవాహనసేవపై శ్రీస్వామిఅమ్మవార్లు:-**ఈ ఉత్సవాలల్లో భాగంగా శ్రీస్వామిఅమ్మవార్లకు నిర్వహిస్తున్న వాహనసేవలలో భాగంగా మంగళవారంనాడు అశ్వవాహన వాహనసేవ జరిపించబడింది.ఈ వాహనసేవలలో శ్రీస్వామిఅవ్మవారి ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరింపజేసి నంది వాహనంపై వేంచేబు చేయించి పూజాదికాలు చేయబడ్డాయి.ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి చైర్మన్ చక్రపాణిరెడ్డి,ఆలయ ఈఓ ఎస్.లవన్న,అర్చక స్వాములు,అదికారులు,భక్తులు శ్రీస్వామిఅమ్మవార్లను తిలకించి పునితులైయా ్యరు.

## బన్ని ఉత్సవానికి భారీ బందోబస్తు

మాట్లాడుతున్న సిఐ ఈశ్వరయ్య

**ఆలూరు రూరల్,అక్టోబరు 4, ప్రభాతవార్త :** ఆలూరు నియోజకవర్గం హొళగుంద మండలంలో నేడు బుధవారం (రాత్రి) జరిగే శ్రీ మాలమల్లేశ్వర స్వామి కళ్యాణోత్సవం జైత్రయాత్ర(బన్ని) ఉత్సవం సందర్భంగా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండ జరుపుకోవాలని సిఐ ఈశ్వరయ్య తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ బన్ని ఉత్సవం సందర్భంగా అవాంచనీయ సంఘటనలు జరుగకుండ 1000మంది పోలీస్ సిబ్బంది,10డ్రోన్ కెమెరాలు,100సిసి కెమెరాలు,700లైట్లు,కొండ చుట్టుపక్కల ప్రాంతాల్లో ఎక్కడ మద్యం అమ్మకాలు లేకుండ పోలీసులు మారువేషంలో తిరుగుతున్నారని బన్ని ఉత్సవాలను తిలకించేందుకు వచ్చే భక్తులు తమ వాహనాలను కొండలో ఉన్న దర్గా దగ్గర నిలుపుటకు స్థలం కేటాయించామని కర్రలు,ఇనుప రింగుకర్రలు,దివిటీలు లాంటివి కొండపైకి తీసుకుని రావడానికి అనుమతి లేదని అలావచ్చి అల్లర్లు సృష్టిస్తే ఎంతటివారినైనా ఉపేక్షించే ప్రసక్తే లేదని వారిపైన కేసులు నమోదు చేస్తామని కావున ప్రజలంతా కుటుంబ సభ్యులతో కలిసి దసరా పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలని సిఐ ఈశ్వరయ్య విలేకర్లకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలూరు ఎస్ఐ రామానుజులు పాల్గొన్నారు.

## పాదయాత్రను జయప్రదం చేయండ

- వైసిపి నాయకుడు తుగ్గలి శ్రీనివాస్‌రెడ్డి

మాట్లాడుతున్న వైసిపి నాయకుడు

**తుగ్గలి,అక్టోబరు 3,ప్రభాతవార్త :** ఒక్క రాజధాని వద్దు మూడు రాజధానులు ముద్దు అంటూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు నేడు తుగ్గలి నుండి పెరవలికి తల పెట్టిన పాదయాత్రను జయప్రదం చేయాలని పత్తికొండ మాజీ శాసనసభ్యుడు స్వర్గీయ తమ్మారెడ్డి కుమారుడు స్థానిక వైసిపి సీనియర్‌నేత శ్రీనివాస్‌రెడ్డి,యువ నాయకులు మోహన్‌రెడ్డి,శేఖర్‌రెడ్డిలు కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అభివృద్ధి పాలన వికేంద్రీకరణతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమన్నారు. నాడు ఒక్క రాజధాని ముద్దు అని హైదరాబాద్‌ను అభివృద్ధి చేసి చాలా నష్టపోయామని గుర్తుచేశారు. దీంతో రాయలసీమ చాలా వెనుకబడిన ప్రాంతమని ఇప్పుడు అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి ఐదుకోట్ల ఆంధ్రుల భవిష్యత్తు కోసమే వికేంద్రీకరణ చేపడుతున్నారని అందుకు చంద్రబాబు అడ్డుపడడం సిగ్గుచేటన్నారు. దీంతో మండలంలోని అన్ని గ్రామాల వైసిపి నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున హాజరై పాదయాత్రను జయప్రదం చేయాలని వారు కోరారు.

## పోలీస్ కర్తవ్య విధినిర్వహణ సేవలో విజయాలు

పూజలు నిర్వహింస్తున్న జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి

**నంద్యాల క్రైం, అక్టోబర్ 4, ప్రభాతవార్త:** పోలీస్ కర్తవ్య విధినిర్వహణలో విజయాలు చేకూర్చాలని దుర్గామాత అశీస్సులు పోలీస్ శాఖపై ఉండాలని జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి దుర్గామాత ఆయుధపూజ ఘనంగా నిర్వహించారు. జిల్లా పోలీస్ హెడ్‌క్వార్టర్స్ జిల్లా పోలీస్ శాఖ అంతా సుఖశాంతులలో ఉండాలని ఆయన ప్రత్యేక పూజలు చేశారు. ముందుగా జిల్లా పోలీస్ ఆయుధగారం, ట్రాన్స్‌పోర్ట్ విభాగంలో దుర్గామాతకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వాహనాలకు ఆయుధాలకు పూజాకార్యక్ర